## స్మార్ట్ సిటీ పనులను త్వరగా పూర్తిచేయాలి



2లో..


# కరీంనగర్ వార్త

మంగళవారం 13, డిసెంబర్ 2022 16 పేజీలు


# కలుషిత ఆహారం కాలం చెల్లిన తినుబండరాలు

- ఆదాయమే లక్ష్యంగా అడుగడుగునా కల్తీ ఆహారం
- పెద్దవారిని సైతం ఆకర్షించేలా అందమైన ప్యాకెట్లు
- బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఆహార పదార్థాలు
- జిల్లాలో కరువైన పూర్తిస్థాయి ఫుడ్ ఇన్స్పెక్టర్.?



2లో..

రామగిరి, డిసెంబర్12, ప్రభాతవార్త

మనిషి జీవిచాలంటే ఆహారం, నీళ్ళు అతి ముఖ్యం. అదే విధంగా తినేది కూడా కల్తీలేని, శభ్రమైన ఆహారం అయ్యుండాలి, తాగేనీరు కూడా శ్రుభం చేసినవైండాలి. ఇంట్లో దొరికేది తినడానికే జనం ఇష్టపడుతున్న, కానీ వివిధ ముడి పదార్థాల్లో కల్తీతో ప్రస్తుత రోజుల్లో అనారోగ్యం బారిన పడేవారి సంఖ్య ఎక్కువైపోతుంది.

# నేటి నుంచి సెస్ నామినేషన్ల స్వీకరణ



సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 12, ప్రభాతవార్త :

సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) ఎన్నికలకు నేటి నుంచి నామినేషన్లు ప్రారంబం కానున్నాయి. నామినేషన్ల ప్రక్రియ ప్రారంబం కావడంతో అన్ని పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక చేసే పనిలో పార్టీ అగ్రనేతలు మునిగిపోయారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అత్యంత పేరు ప్రఖ్యాతలు ఉన్న సెస్ ఎన్నికలు అన్ని పార్టీలకు ప్రతిషాత్మకంగా మారాయి. కాగా ఓటర్ల జాబితా అస్థవ్యస్తంగా ఉందని, రిజర్వేషన్ల ప్రక్రియ సరిగా లేదంటూ బోయినపల్లికి చెందిన కనకయ్య తిరిగి హైకోర్టును ఆశ్రయించాడు. సిరిసిల్ల పట్టణంతో పాటు వేములవాడ వన్‌లోను ఇతర గ్రామాలను కలపడం, రిజర్వేషన్లు తదితర అంశాలపై ఆయన కోర్టును ఆశ్రయించగా సోమవారం విచారణకు రావాల్సి ఉండగా మంగళవారానికి వాయిదా పడ్డట్లు తెలిసింది.

వివరాలు 2లో..

- అస్థవ్యస్త ఓటర్ జాబితాపై హైకోర్టులో నేడు విచారణ
- నేటి రాత్రికి టిఆర్ఎస్ మద్దతు అభ్యర్థుల జాబితా
- పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేస్తే తొలగిస్తాం...కెటిఆర్ హెచ్చరిక
- అభ్యర్థుల ఖరారులో కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీలు

# సిఎం కెసిఆర్ ఏపితో లోపాయకారి ఒప్పందం



2లో..

- బిజెపిని ఓడించడానికి టీఆర్ఎస్ ఇతర రాష్ట్రాల్లో వేల కోట్లు పంపిణీ
- ధరణి పేరుతో భూములు దండుకుంటున్నారు.
- లిక్కర్ కేసులో కవిత ప్రమేయంపై సిఎం కెసిఆర్ స్పందన లేదు.
- సిఎం కెసిఆర్ మాటలు ఎవరు నమ్మరు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆంధ్ర సిఎంతో లోపాయకారి ఒప్పందం కుదుర్చుకొని ఆంధ్ర,తెలంగాణ నాటకాలు ఆడుతున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేర్కొన్నారు.ఐదో విడత ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా జగిత్యాల జిల్లాలోని చల్‌గల్ గ్రామంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.




నిర్లక్ష్య ధోరణి చూపిస్తున్న విద్యుత్ అధికారులు

## చిన్న ఇంటికి కరెంట్ బిల్లు రూ.ఒక లక్ష యాభై వేలు

2లో..

మల్లాపూర్ – ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలోని దుర్గమ్మ కాలనీలో ఓ చిన్న ఇంట్లో గుడేలి రాజలింగం నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా సోమవారం తన ఇంటికి ఇచ్చిన కరెంట్ బిల్లు రసీదులో రూ.ఒక లక్ష యాభై వేలు ఉండడాన్ని చూసి రాజలింగం ఒక్క సారిగా అయోమయానికి గురి కాగా అట్టి కరెంట్ బిల్లును గ్రామస్థులు చూసి నోరెళ్ళబెట్టారు.

## ప్రజావాణి ఆర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి



16లో..

జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలు,దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జి.రవి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి

## సిఎం కెసిఆర్‌కు మీటర్ పెట్టాం

కవిత లిక్కర్స్ స్కాం బయటపడింది బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్



విరాలు మెయిన్‌లో

## ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల కోసం మరో ఉద్యమం



16లో..

- ఇద్దరు బ్రోకర్లు, 78 మంది దళారులు
- 270 మంది బాధితులు, 20 కోట్ల రూపాయల లెక్క తేలుస్తాం...

# కలుషిత ఆహారం కాలం చెల్లిన తినుబండారాలు

మొదటి పేజీ తరువాయి...

ఈ క్రమంలో ఆహార పదార్థాల విషయంలో ప్రతిక్షణం జాగ్రత్తగా ఉండకపోతే రాబోయే రోజుల్లో ఆరోగ్యంపై వివిధ అనారోగ్యాల ప్రభావంతో పెను ప్రమాదం తప్పదని వైద్యానిపుణులు హెచ్చరిస్తున్నారు.!

**ఆదాయమే లక్ష్యంగా అడుగుఅడుగునా కల్తీ ఆహారం**

మండలంలోని సెంటినరీకాలనీలోని కొన్ని వివిధ కిరాణాల్లో, బేకరీల్లో ఎక్కడ చూసినా కల్తీ, రోజుల తరబడి నిలువ ఉన్న ఆహారం అమ్ముతున్నారని కొనుగోలు దారుల నుంచి వినిపడుతుంది. అదే విధంగా కొంత మంది వ్యాపారులు స్థానికంగా తినుబండరాలు (ఆహార) ప్యాకెట్లను చిన్నచిన్న దుకాణాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రధానంగా చిన్నపిల్లల చిరుతిండ్లు నకిలీ పేర్లతో కాలం ముగిసిన ఆహార పదార్థాలను అమ్ముతూ కొనుగోలు దారులను పరోక్షంగా ప్రజలను అనారోగ్యం పాలు చేయ్యడానికి దోహదపడుతూ, ఆదాయమే లక్ష్యంగా అన్నింటిలోనూ కల్తీని చేస్తూ అందినకాడికి దోచుకుంటున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి.

**పసిపిల్లల ఆరోగ్యాలకు ప్రమాదం**

నిత్యం స్కూల్‌కి వెళ్ళే పసిపిల్లలు తెలిసి తెలియక వివిధ షాపుల్లో అనేకంగా వివిధ తినుబండరాలు (ఆహార) ప్యాకెట్లను కొంటున్నారు. చాల మందికి గత కొన్ని నెలలుగా వివిధ వ్యాధులతో అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలుస్తోంది. దీంతో గడిచిన కొద్ది నెలలుగా మండలంలోని వివిధ పాఠశాల్లోకి పిల్లలు వెళ్లలేకా పోతున్నారని విశ్వసనీయంగా తెలిసింది. కొందరైతే పిల్లలు పరీక్షలు ఉన్న కానీ తాము స్కూల్‌కు రావడంకు ఆరోగ్యం సహకరించక ఇబ్బందులు పడుతున్నామని. స్వయంగా పిల్లలే స్కూల్ టీచర్లకు మేసేజ్‌లు పెట్టడం జరుగుతుంది. ఈ పై విషయంపై ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, నిర్వాహకులు పిల్లల తల్లిదండ్రులకు పలు సందార్భాల్లో సూచించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

**పెద్దవారిని సైతం ఆకర్షించేలా అందమైన ప్యాకెట్లు**

మండలంలోని ఆయా గ్రామాల్లో లెక్కలేని చిన్నచితకా దుకాణాల నుంచి మండల కేంద్రం వరకు ఉన్నా కొన్ని హోల్‌సెల్ షాపుల వరకు అందులో వివిధ రకరకాల బ్రాండ్ల పేరుతో చలామణి అవుతున్న కల్తీ ఆహారం అని గ్రహించడం కొనుగోలు దారులు గుర్తించడం కష్టం మండల కేంద్రంలోని కొన్ని హోల్‌సెల్ షాపుల నుంచి మొదలు కొని ఆయా గ్రామాల్లోని చిన్నచితకా దుకాణాల వరకు వివిధ రకరకాల అందమైన ప్యాకెట్లు దర్శనమిచేవి చిన్నారులనే కాదు పెద్దవారిని సైతం ఆకర్షిస్తూ వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. ప్రయాణాల్లో కాలక్షేపం కోసం తీసుకునే ఇట్లాంటి ఆహారం ఆ తర్వాత ఒక వ్యసనంగా మారిపోతుంది చిన్నపిల్లలైతే ఈ ప్యాకెట్లను కొనివ్వనిందే స్కూలికి వెళ్ళని పరిస్థితి ఏర్పడింది అంటే ఏ విధంగా వ్యసనాలకు అలవాటు పడ్డారో గ్రహించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

**బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఆహార పదార్థాలు**

పిల్లలకి ఐదో పదో చేతిలో పెడితే వాళ్లే వెళ్ళి కొరుక్కుని తెచ్చుకుంటున్న ఆహారం ఆ తర్వాత తమ పిల్లలకు తీవ్ర అనారోగ్య సమస్యలు తెచ్చిపెడుతుందన్న విషయాన్ని గమనించి తల్లిదండ్రులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. మండలంలోని సెంటినరీకాలనీలో గల కొన్ని బేకరీల్లోకి, ఇప్పటికే వివిధ గ్రామాల్లో సందు చివర్లోని షాపుల్లోకి చేరుతోంది పలు బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఆహార పదార్థాలు. పిల్లలకు ఎక్కువబగితే అక్కడ అందుబాటులో రావడంతో యథేచ్ఛగా అమ్మకాలు జరుగుతున్నాయి. కొన్ని బ్రాండెడ్ ప్యాకేజీ ఆహార పదార్థాలు తినడమే అహారానికి ఆరోగ్య సమస్యలు తెచ్చిపెడుతుందని ఆరోగ్యా సమస్యలు చెబుతుంటే అదే బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఆహారాన్ని తయారుచేసి జనం మీదకు వదులుతున్నారు. ముఖ్యంగా రామగిరి మండలం కేంద్రంలో సింగరేణి కార్మికులు నివసించే సెంటినరీకాలనీలోని వివిధ పేరొందిన పాపుల నుంచి మొదలు గ్రామాల్లోని కొని చిన్నచితకా షాపుల్లో, వివిధ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో విచ్చలవిడిగా కల్తీ ఆహార పదార్థాలు, కాలం చెల్లినవి అమ్మకాలు జరుగుతున్నాయి. కొన్ని షాపుల్లో, కొన్ని హోటల్లో కనీస శుభ్రతను పాటించడం లేదు? కొన్ని షాపుల్లో పూర్తి స్థాయిలో వినియోదారుడి చట్టబద్ధమైన హక్కు ప్రకారం బిల్లులు ఇవ్వడం లేదు.

**నిల్వ, కెమికల్స్ ఆహార పదార్థాలు ఆరోగ్యాలను దెబ్బతీస్తాయని..డాక్టర్లు**

పిల్లలకు రంగురంగుల ఆహార పదార్థాలను తయారుచేసి వాళ్ళు ఆకర్షిస్తున్నారు. నకిలీ ఆహార తయారీ సంస్థలు పిల్లల కోసం రకరకాల బొమ్మలను ప్యాకెట్లపై ముద్రించి వాటిని దర్జాగా అమ్మేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో పిల్లలు వాటిని తినడం ద్వారా అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురైతున్నారు. ముఖ్యంగా ప్యాకెట్స్ ఫుడ్లలో కలిసె కెమికల్స్ ఎక్కువగా రోజులు నిల్వ ఉండటానికి వాడే పదార్థాలు పిల్లల ఆరోగ్యాన్ని పూర్తిస్థాయిలో దెబ్బతీస్తాయని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

**కల్తీ ఆహారాన్ని నియంత్రించడంలో విఫలం.?**

నకిలీ ఆహార పదార్థాల అమ్మకాలు కొనసాగుతున్న చిన్నచిన్న షాపుల్లో పెట్టి అందంగా దండలా వేలాడ తీసే ఆహార పదార్థాలు పిల్లలను ఇట్టే ఆకర్షిస్తాయి ఇలాంటి ఆహార పదార్థాలపై చర్యలుతీసుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. లేదంటే జిల్లాలో కోట్ల రూపాయల వ్యాపారం కల్తీ ఆహార పదార్థాల రూపంలో జరుగుతున్న ఎక్కడా ఏ అధికారి వీటిపై నిఘా పెట్టరు. ఎక్కడ ఎవరిని అరెస్టు చేయరు ఎక్కడో చోట పిల్లలకు అనారోగ్యం వచ్చిందని మీడియాలో హడావిడి జరిగితే ఆ ఒక్క పూట ఆ ఒక్క వ్యాపారిపై చర్యలు తీసుకొని చేతుల దులుపుకోవడం తప్పా పూర్తి స్థాయిలో కల్తీ ఆహారాన్ని నియంత్రించడం లేదని ప్రజల్లోంచి విమర్శలు..? ప్రస్తుతం జరుగుతున్న వ్యవహారంపై కాలం చెల్లిన తినుబండాలరాల అమ్మకాలు, నకిలీ పదార్థాల నిషేధంపై అధికారులు తూతూ మంత్రంగా కొన్ని చోట్ల తనిఖీలు దాడులు అంటూ కాలక్షేపం చేస్తున్నారే? గాని తయారీ దారులపై నకిలీ ఆహారం తయారు చేస్తున్న వారిపై పూర్తి స్థాయిలో, మార్కెటింగ్ చేస్తున్న వారిపై సరైన చర్యలు తీసుకోవడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**జిల్లాలో కరువైన పూర్తిస్థాయి ఫుడ్ ఇన్‌స్పెక్టర్.?**

పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ షాపుల్లో, బేకరీల్లో, పలు సందర్భాల్లో ప్రత్యేకంగా తనిఖీలు చేయాల్సి ఉటుంది. అందుకు ప్రత్యేకంగా పెద్దపల్లి జిల్లాలో పూర్తిస్థాయిలో తనిఖీశాఖ అధికారిలేరు. దీంతో ఇంచార్జీ (ఫుడ్ ఇన్‌స్పెక్టర్) అధికారితోనే తనిఖీశాఖ నడుస్తోంది. దీంతో జిల్లా వ్యాప్తంగా తినుబండరాలు జరిగే అమ్మకాల్లో కల్తీ జరుగుతోందని, నిత్యం జరిగేందుకు అవకాశం ఉందని తెలుస్తోంది. అదే విధంగా జిల్లాకు అతి దగ్గరగా పరిశ్రామిక ప్రాంతంగా ఉన్న రామగిరి (సెంటినరీకాలనీలో) ఉన్న వివిధ షాపుల్లో, బేకరీల్లో నిత్యం అనేక రకరకాల తినుబండరాలు (ఆహార పదార్థాలు) కల్తీతో అమ్మకాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. అందుకు నిదర్శనమే రామగిరి మండలంలోని (సెంటినరీకాలనీలో) వివిధ షాపుల్లో, బేకరీల్లో తినుబండరాలు (ఆహార పదార్థాలు) సరఫరా తేదీలు లేకుండా, కాలం చెల్లిన ప్యాకెట్లు, కనీస మంచినీరు శుభ్రంగా సమకుర్చడం లేదు.? అదే విధంగా ఇటీవలే జిల్లా కేంద్రంలో ఓ ప్రముఖ బేకరీలో నాణ్యతపై కొనుగోలుదారుల ప్రశ్నలు వర్షం జల్లు.? గోదావరిఖనిలోకి బేకరీలో బూజుతో ఉన్న కేకుల సరఫరాలను నిదర్శనంగా తీసుకోవచ్చు. ఇప్పటికైన జిల్లా ఇంచార్జీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అధికారి నిత్యం రామగిరి మండలంలోని వివిధ బేకరీల్లో, వివిధ షాపుల్లో తనిఖీలు నిర్వహించి స్వచ్ఛమైన ఆహార పదార్థాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అదే విధంగా పూర్తి స్థాయిలో తనిఖీశాఖ అధికారిని నియమించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతపై పాలకులపై ఉంది.!

# స్మార్ట్ సిటీ పనులను త్వరగా పూర్తిచేయాలి

## మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:**

స్మార్ట్ సిటీ పనులను త్వరగా పూర్తి చేయాలని బీసీ సంక్షేమ,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు.సోమవారం స్మార్ట్ సిటీ ఫేజ్ 2 పనుల్లో భాగంగా కరీంనగర్‌లోని ఓల్డ్ పవర్ హౌజ్ నుంచి నాకా చౌరస్తా వరకు చేపట్టిన నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు.పనుల పురోగతిని కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ పనుల్లో మరింత వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.పనులన్నీ గడువు లోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.మంగళి వాడ చౌరస్తా నుంచి వరహా స్వామి టెంపుల్ వరకు,నిత్యం రద్దీగా ఉండే టవర్ సర్కిల్,రాజు టీ స్టాల్ రోడ్డు ప్రాంతల్లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ నాంపల్లి శ్రీనివాస్,సుడా డైరెక్టర్ నేతి రవి వర్మ,అంజనేయులు,శ్రీకాంత్,అదికారులు,తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ఇంటికి కరెంట్ బిల్లు రూ.ఒక లక్ష యాభై వేలు

మొదటి పేజీ తరువాయి...



ఏ ఇంటికి ఎంత యూనిట్‌లు వాడితే అంత కరెంట్ బిల్లు రావడం సహజమే కాని చిన్న ఇంటికి ఊహకు అందని కరెంట్ బిల్లు వేసి పేదల జేబులకు చిల్లు వేయడం ఏంటో విద్యుత్ ఆధికారులకే తెలియాలని మండిపడ్డారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్య ధోరణికి పేద ప్రజలు బలి అవుతున్నారాని ఇట్టి ధోరణికి విద్యుత్ అధికారులు సైతం మూల్యం చెల్లించుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# సిఎం కెసిఆర్ ఏపితో లోపాయకారి ఒప్పందం

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభ ఈనెల 15న మధ్యాహ్నం 1 గంటకు కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ గ్రౌండ్స్‌లో జరుగనుందని, ముఖ్య అతిథిగా జెపి నడ్డా హాజరవుతారన్నారు. జనసమీకరణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని,కరీంనగర్ నుంచి బహిరంగ సభను గ్రాండ్ సక్సెస్ చేసి,కేసిఆర్‌కు ఛాలెంజ్ విసురుతామన్నారు. కేసిఆర్ కుట్రలను, కుతంత్రాలను ప్రజలు గమనిస్తున్నారని, సమైక్యాంధ్ర చిచ్చు రగిల్చి, సెంటిమెంట్‌తో మళ్లీ లబ్దిపొందాలని చూస్తున్నాడని. 1400 మంది బలిదానం చేసుకుంటేనే తెలంగాణ వచ్చింది అన్నారు.ఏపీతో లోపాయకారి ఒప్పందం కుదుర్చుకున్నాడని. అడ్డగోలుగా సంపాదించిన కుటుంబాన్ని కాపాడుకోవడానికే ప్రజల దృష్టి మళ్లించి,నీచ రాజకీయాలు చేస్తున్నాడని ఎంపి సంజయ్ విమర్శించారు. కేసిఆర్ మాటలను ఎవరూ పట్టించుకోరని,చెల్లని రూపాయి కేసిఆర్ అని అన్నారు.

**ఇక్కడే చెల్లని కేసిఆర్...**

**బిఆర్ఎస్ పేరుతో అక్కడ చెల్లుతుందా...?**

కేసిఆర్ కుటుంబం అంతా అవినీతిమయమయ్యిందని,కేసిఆర్ పేదోళ్లను అరిగోస పెడుతున్నారని,ఏ యాగం చేసినా,నీకు ఫలించదని కెసిఆర్‌పై ఫైర్ అయ్యారు.గతంలో తెలంగాణలో యాగం చేసిన తర్వాత,తెలంగాణ ప్రజలకు ఏం న్యాయం చేశావని కేసిఆర్‌ను నిలదీశారు.తెలంగాణలో ఎంతమందికి 2బిఎచ్‌కె,నిరుద్యోగ భృతి,దళితబంధు,దళితులకు 3 ఎకరాలు ఇచ్చావా అని నిలదీశారు.కాళేశ్వరం ప్రాజెక్టులో ఎంత కమిషన్ దొబ్బిపోయావో,ముందు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.లిక్కర్ కేసులో నీ కూతురు(కవిత) ప్రమేయంపై ఎందుకు స్పందించడం లేదని అన్నారు.రాజశ్యామల యాగం సాక్షిగా నీ కూతురుకు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సంబంధం లేదని ప్రమాణం చేయాలని కెసిఆర్‌ను డిమాండ్ చేశారు.

**కవిత ఇంటి దగ్గర సింహాలు....పులుల ఫోటోలు ఏంటీ....?**

కేసిఆర్‌కు బీజెపి భయం పట్టుకుందని,దేశంలో అవినీతి విషయంలో ఏ రాష్ట్రంలో ఏ ం జరిగినా సీబీఐ వెళ్లి దర్యాప్తు చేస్తుందన్నారు. సిబిఐ రావొద్దు అని చెప్పడానికి నువ్వెవరని,ధరణి పేరుతో భూములు దండుకుంటున్నారని,ఇతర రాష్ట్రాల్లో బిజెపిని ఓడగొట్టేందుకు కేసిఆర్ వేల కోట్ల రూపాయలు పంపిస్తున్నారని ఆరోపించారు.సిబిఐకి బిజెపి సంబంధం లేదని,అక్రమంగా ఆదాయానికి మించి ఆస్తులు సంపాదిస్తే,దర్యాప్తు సంస్థలు దర్యాప్తు చేయకుండా ఉంటాయా అని అన్నారు.

# నేటి నుంచి సెస్ నామినేషన్‌ల స్వీకరణ...

మొదటి పేజీ తరువాయి...

ఒకవైపు ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేస్తు నామినేషన్ల స్వీకరణ మంగళవారం నుంచి ప్రారంబం కానుండగా కోర్టు విచారణను మంగళవారానికి వాయిదా వేయడంతో కొంత జిల్లాలో ఉత్కంఠ నెలకొంది. నామినేషన్‌లు ప్రారంబం అవుతుండడంతో టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, బిఎస్పీ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి. ఈ నెల 13,14,15 తేదిలలో నామినేషన్‌లు స్వీకరించనున్నారు. దీంతో జిల్లాలో ఎన్నికల వాతవరణం వేడేక్కింది. టిఆర్ఎస్‌కు చెందిన నియోజకవర్గ నాయకులు మంత్రి కెటిఆర్‌ను కలిసేందుకు హైదరాబాద్‌కు సోమవారం భయలుదేరి వెళ్ళారు. సెస్ ఎన్నికల విషయం మాట్లాడడానికి మంత్రి సమయం ఇవ్వడంతో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు తరలి వెళ్లి సమావేశం అయ్యారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు అందరు మద్దతు ఇవ్వాలని మంత్రి కెటిఆర్ నాయకులతో చెప్పినట్లు సమాచారం. పార్టీ నిర్ణయానికి ఎవరైనా వ్యతిరేకంగా పని చేస్తే నిర్దాక్షిణ్యంగా తొలగిస్తామని హెచ్చరించినట్లు తెలిసింది. పార్టీ మద్దతు ఇచ్చే జాబితాను పంపిస్తామని వారి గెలుపుకోసం పని చేయాలని మంత్రి స్పష్టం చేసినట్లు తెలిసింది. సిరిసిల్ల టౌన్ 1, సిరిసిల్ల టౌన్ టూ, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి, ఇల్లంతకుంట, తంగళపల్లి మండలాల డైరెక్టర్ల పేర్లను మంత్రి సోమవారం రాత్రి వరకు ఖరారు చేసి పంపనున్నట్లు తెలిసింది. మంత్రి సీరియస్‌గా చెప్పడంతో నేతలు మిన్నకుండిపోయినట్లు సమాచారం. మరోవైపు మంత్రి మేనబావ చీటి నర్సింగరావు తంగళపల్లి నుంచి పోటీకి సిద్దమై సీరియస్‌గా పర్యటనలు చేస్తున్నారు. అలాగే వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ సెస్ చైర్మన్ చిక్కాల రామారావు తాను సెస్ ఎన్నికల్లో తంగళపల్లి నుంచి పోటీ చేస్తానంటూ ప్రకటించడంతో మంత్రి ఎవరిని నియమిస్తారోనని పార్టీ నేతలు ఎదురుచూస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తున్న చీటికి అవకాశం ఇస్తారా...లేక గతంలో సెస్ చైర్మన్‌గా పని చేసిన చిక్కాలకు అవకాశం కల్పిస్తారా...? అనే చర్చ జోరుగా సాగుతోంది. వీరిద్దరిని కాదని వేరే అభ్యర్థిని కూడ నియమించే అవకాశాలు ఉన్నాయని ప్రచారం కూడ జరుగుతోంది. నామినేషన్‌లు పర్వం ప్రారంబం కావడంతో బిజెపి, కాంగ్రెస్, బిఎస్పీలు అభ్యర్థుల ఎంపిక చేసే పనిలో పడ్డాయి. మూడు రోజులు నామినేషన్‌లు స్వీకరణ ఉండడంతో అభ్యర్థుల జాబితాను త్వరలో ప్రకటించనున్నారు. ఓటర్ జాబితా రూపొందించినప్పటికి ఇప్పటి వరకు జాబితా ఇవ్వకపోవడం గందరగోళంగా మారింది. ఇప్పటికే ఓటర్ జాబితా అంత సరిగా లేదనే విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఓటర్ జాబితా ఇవ్వకపోతే తాము పోటీకి ఎలా సిద్ధమవుతామని పలువురు పెర్కొంటున్నారు. మొత్తంమీద నామినేషన్‌లు ప్రక్రియ ప్రారంబం కానుండడంతో జిల్లాలో సెస్ సహకార రాజకీయం వేడేక్కనుంది. ఈ నెల 13 నుంచి 15 వరకు నామినేషన్ల స్వీకరణ, 16న నామినేషన్ల పరిశీలన, 17న నామినేషన్‌ల ఉపసంహరణ, అదే రోజు పోటీలోఉన్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, 24 ఎన్నికలు జరుగనున్నాయి. జిల్లాలో మొత్తం 15 డైరెక్టర్‌ల స్థానాలకు గాను బోయినపల్లి ఎస్సీలకు కేటాయించగా, సిరిసిల్ల టౌన్ 1, వేములవాడ టౌన్ 1 స్థానాలు మహిళలకు రిజర్వ్ చేయగా మిగతా 12 స్థానాలను జనరల్‌కు కేటాయించారు. మొత్తం జిల్లాలో 87.130 ఓట్లు ఉన్నాయి. అన్ని పార్టీలకు సెస్ ఎన్నికలు సవాల్‌గా మారాయి. ఎలాగైన సెస్ ఎన్నికల్లో అధిక స్థానాలు గెలువాలని పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. మంత్రి కెటిఆర్ ప్రాతినిద్యం వహిస్తుండడంతో ఈ సెస్ ఎన్నికల్లో ఎలాగైనా పాగా వేయాలని బిజెపి, కాంగ్రెస్ పార్టీల నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తంమీద సెస్ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారడంతో రాజకీయ వాతవరణం వేడేక్కింది.

# ఏకగ్రీవంగా సిఐటియు పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త.

సిఐటియు పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. ఎన్టీపీసీ జ్యోతినగంలోని టివి గార్డెన్స్‌లో రెండు రోజుల పాటు సిఐటియు పెద్దపల్లి జిల్లా మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్య క్షులుగా వేల్పుల కుమారస్వామి, కార్యదర్శిగా ఎ.ముత్యం రావు, కోశాధికారిగా ఎం. రామాచారి, ఉపాధ్య క్షులుగా డి.కొమురయ్య, మెండే శ్రీనివాస్, ఎన్. బిక్షపతి, బి.వనజా రాణి, సహాయ కార్యద ర్శులుగా జి.జ్యోతి, బి.సంతోష్, తాండ్ర అంజయ్య, సిహెచ్. అరవింద్‌తో పాటు 24 మంది కమిటీ సభ్యులను, మొత్తం 35 మందితో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు రోజుల పాటు జరిగన ఈ మహాసభల సందర్భంగా వివిధ రంగాలకు సంబంధించిన 14 తీర్మా ణాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిందని జిల్లా కార్యదర్శి ఎ.ముత్యం రావు తెలిపారు. జిల్లా కేంద్ర ంలో డిసి ఎల్‌ను నియమించాలని, రామగుండం ప్రాంతంలో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని, ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించాలని, మైనింగ్ యూనివర్శిటిని ఏర్పాటు చేయాలని, గోదావరిఖ నిలోని లేబర్ కోర్టుకు జడ్జిని నియమించాలని, పెండింగ్‌లో ఉన్న 73 షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాల జీవోలను విడుదల చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, సింగరేణి, ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులకు జరిగిన ఒప్పందాన్ని అమలు చేయాలని, సింగరేణిలో పర్మినెంట్ కార్మికుల వేతన ఒప్పందాన్ని వెంటనే చేయాలని, నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, మున్సిపల్ కార్మికులకు ఏరియర్స్ చెల్లించాలని, హమాలీ, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదం జరిగిందని తెలిపారు.





## శారీరక దారుఢ్య శిక్షణ ముగింపు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పోలీసు ఉద్యోగాల కోసం సింగరేణి సేవా సమితి ఆర్జీ 2 ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో ఇస్తున్న శిక్షణ ముగిసింది. సోమవారం ముగింపు కార్యక్రమానికి ఏరియా జీఎం ఎ.మనోహర్ హాజరై అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏరియా నుంచి ఎక్కువ మంది ఉద్యోగాలు రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి పివి.రమణ, ఫిజికల్ ట్రైనర్ హనీఫ్, శిక్షణకు వచ్చిన యువతీ, యువకులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

### - ఆరె కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శెట్టిపల్లి శివాజీ

జమ్మికుంట, ప్రభాత వార్త:

చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా



నిర్వహించాలని ఆరె కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శెట్టిపల్లి శివాజీ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల పాత మార్కెట్ ప్రాంగణంలో ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శెట్టిపల్లి శివాజీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు జెండా రాజేష్ భలేరావ్ మనోహర్ రావు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల పాత మార్కెట్ ప్రారంణంలో ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శెట్టిపల్లి శివాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు జెండా రాజేష్, భలేరావ్, మనోహర్ రావు, బామండ్ల పల్లి శివన్న, అదర్ సండే నాగేశ్వర్ రావు పాల్గొని మాట్లాడుతూ.... రాష్ట్ర సంక్షేమ సంఘం రాష్ట్ర కుల కమిటి భవన నిర్మాణానికి గురించి ప్రస్తావించారు. స్థల సేకరణ జరిగిందని భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయినని తెలిపారు. అలాగే ఓబిసి కుల ధృవీకరణ పత్రం 80 శాతం పూర్తి అయిందని, దాని కొరకు సంఘాన్ని అభివృద్ధి చేయడానికి కరీంనగర్ జిల్లా కమిటి ఈనెల 21న వేయబడుతుందని తెలిపారు. సంఘ భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల బాంధవులు తిప్పారపు బాపురావు, ఇరువాల శ్రీనివాస్, ప్రభాకర్, నాగేశ్వర్ రావు, బాపురావు, వెంకటేశ్వర్లు, సంపత్ రావు, రాజేశ్వర్ రావు, వీరన్న, మోహన్ రావు, హరీష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మన ఊరు-మన బడి పనులు ప్రారంభం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ మండలంలోని సిద్ధిపల్లె గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమం కింద మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణంకు ఎంపిపి రాచకొండ లక్ష్మి సోమవారం పనులను ప్రారంభించారు. 7లక్షల రూపాయల నిధులతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటికొండ శంకర్, ఉప సర్పంచ్ జాబు సతీష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి.ఇంతియాజ్, నాయకులు రాచకొండ రవి, బంగారు గట్టయ్య, కుందారపు సత్యనారాయణ, తోట రాజ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండల కేంద్రంతోపాటు, గుండారం గ్రామానికి చెందిన రాదారపు అంజలి, దామెర దేవయ్యలు అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రి చికిత్స పొంది జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. రాధారపు అంజలికి 30వేల రూపాయలు, దామెర దేవయ్యకు 14వేల500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ నాయకులు సోమవారం చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, ఎంపిపి రాచకొండ లక్ష్మి, సర్పంచ్ నీలం సరిత, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి.ఇంతియాజ్, మండల ప్రధాన కార్యదర్శి దామెర సంపత్, కమాన్‌పూర్, గుండారం గ్రామ శాఖల అధ్యక్షులు నీల రాజయ్య, దండె కిషన్, నాయకులు రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, బాద్రపు మల్లేష్, గడప క్రిష్ణమూర్తి, బంగారు గట్టయ్య, కాస రవి, గొడిశెల లింగస్వామి, తోట రాజ్‌కుమార్, మల్యాల తిరుపతి, దేవేందర్, సాన సురేష్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి శుభకాంక్షలు తెలిపిన నాయకులు

పెగడపల్లి - ప్రభాతవార్త :



పట్టబద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి టిపిసీసీ రాజకీయ వ్యవహారాల కమిటి సభ్యులుగా నియమితులైన సందర్భంగా పెగడపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం జగిత్యాలలో జీవన్‌రెడ్డి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నంచర్ల, లింగాపూర్ సర్పంచ్‌లు గోలి మహేంధర్ రెడ్డి, ఈరెల్లి శంకర్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, బిసి సెల్ అధ్యక్షులు సింగసాని స్వామి, నాయకులు శ్రీరామ్ అంజయ్య తదితరులు ఉన్నారు.

## జరిమానాలు విధించాలనేది పోలీసుల ఉద్దేశ్యం కాదు

### -వాహనదారుల ప్రాణాల రక్షణ కోసమే తనిఖీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



జరిమానాలు విధించాలని పోలీసుల ఉద్దేశ్యం కాదని, వాహనదారుల ప్రాణాల రక్షణే ముఖ్య ఉద్దేశ్యంతోనే వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ వివేకనందా చౌరస్తా వద్ద ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. పెండింగ్ చలాన్లు, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ఈ సందర్భంగా చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్‌లు ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే నడిపే వారే కాకుండా ఇతరులు కూడా ప్రమాదంలో బాధితులు అవుతారని, జైలుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించని 34 వాహనాలకు జరిమానాలు విధించారు. మూడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ తేనీటి భాస్కర్ రెడ్డి, కానిస్టేబుల్ శ్రీధర్ పాల్గొన్నారు.

## ఓదెలలో 8 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో అప్పని వీరస్వామి ఇంటి నుండి అప్పని స్వామి ఇంటి వరకు 2 లక్షలు, బోడకుంట మల్లేష్ ఇంటి నుండి బోడకుంటి సమ్మయ్య ఇంటి వరకు 2 లక్షలు, గడిగొప్పుల మల్లయ్య ఇంటి నుండి బోడకుంటి రాజేశం ఇంటి వరకు రెండు లక్షలు దొరిశెట్టి శంకరయ్య ఇంటి నుండి బోడకుంటి నందయ్య ఇంటి వరకు రెండు లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం సర్పంచ్ ఆకుల ఉదయదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామంలో ప్రజల మౌళిక వసతుల కొరకు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్నస్వామి, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, వార్డు సభ్యులు అల్లం



సతీష్, అప్పని తిరుపతి, భోగె కనకమ్మ, మీనుగు సంతోష్, నాయకులు వంగ రాయమల్లు, పందెన నరసింగం, భోగె సదయ్య, రాచర్ల కుమార్, రాచర్ల సారయ్య, బియ్యాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**- తాహసీల్దార్ బండి ప్రకాశ్**

మంథని - ప్రభాతవార్త



మంథని మండలంలోని మానేరు,గోదావరి నదుల నుండి అక్రమంగా ఇసుకను తరలించే వారిపైన క్రిమినల్ కేసులునమోదు చేస్తామని దీని కోసం తగిన విధంగా ప్రణాళికలను సిద్దం చేసుకున్నామని మంథని తాహసీల్దార్ బండి ప్రకాశ్ అన్నారు. సోమవారం ఆయన ' ప్రభాతవార్త 'తో మాట్లాడారు. మంథని మండలంలోని మానేరు నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గా గత కొద్ది రోజుల నుండి తమ దృష్టికి వచ్చిందని దీనిపైన తమ సిబ్బందిని ప్రత్యేక నిఘానుఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా పోలీసు, మైనింగ్ శాఖల అదికారులతో సమన్వయం చేసుకుని అక్రమంగా ఇసుకను తరలించే వాహానాలను పట్టు కుంటా మన్నారు. మూడుశాఖల సిబ్బందితో అక్ర మార్కుల ఆటకట్టించే విధంగా చూస్తామన్నారు. మానేరు నదినుండి అక్రమంగా తరలించే ప్రాంతాలను గుర్తించి వాటివద్ద ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయటం జరుగు తుంద న్నారు. ఆదివారాల్లో ఎక్కువగా ఇసుకను తరలిస్తున్నట్లు వస్తున్న సమా చారం మేరకు తాము చర్యలు తీసుకుంటా మన్నారు. ఖమ్మంపల్లి, గోపా ల్‌పూర్, చిన్నఓదాల, అడవి సోమన్‌పల్లి, వెంకటాపూర్ తదితర ప్రాంతాల్లోనుండి మానేరు ఇసుకను అక్రమంగా తరలిస్తున న్నట్లు సమాచారం ఉందన్నారు. అదేవిదంగా గోదావరి నది నుండి గుంజపడుగు శివారు ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను తరిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందుతున్నాయని దీనిపైన కూడ తమ సిబ్బందితో పాటు పోలీసు, మైనింగ్ సిబ్బంది ద్వార నిఘాను పెంచటం జరుగుతుందన్నారు. అక్రమంగా ఇసుకను తరలించే వారిపైన ఇకనుండి క్రిమినల్ కేసులు నమోదు చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా చేసేవారు తమ పద్దతులను మార్చుకోవాలన్నారు.

## ప్రభుత్వ భూమి అన్యాక్రాంతంపై ఫిర్యాదు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామశివారులోని ప్రభుత్వభూమిని కొంతమంది వక్తులు ఆక్రమించుకుని వారి స్వాధీనంలోకి తీసుకున్నారని విలువైన ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజల అవసరాల కోసం ఉపయోగపడేవిధంగా చూడాలని ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం సోమవారం జిల్లా కలెక్టర్‌కు, ఆర్డీవోకు, తాహాసీల్దార్‌కు వినతిప త్రం అందించారు. గ్రామశివారులోని సీలింగ్‌భూమి 7ఎకరాల వ్యవసాయ భూమి కబ్జాకుగురైందని దీని విషయం గ్రామపంచాయితీ దృష్టికి గ్రామస్థులు తీసుక రావటంతో ఈ స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఉపయోగించే విధంగా తీర్మాణం చేయటం జరిగిందన్నారు. దీని విషయంలో అధికారులు స్పందించి కబ్జాకు గురైన 7ఎకరాల స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఉపయోగించే లా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వార్డు సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సునీల్

కోరుట్ల, ప్రభాతవార్త




జగిత్యాల జిల్లాలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 41వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 9, 10, 11వ తేదీల్లో గీతా విద్యాలయంలో జరిగాయి. ఈ మహాసభల్లో నూతన కార్యవర్గాన్ని ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి ఏర్పాటు చేయగా, ఈ కమిటీలో పట్టణానికి చెందిన మాడవేని సునీల్ కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సునీల్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ దేశభక్తి, జాతీయత భావం వైపు నడిపిస్తామని, విద్యారంగ సమస్యలపై పరిష్కారం దిశగా ఉద్యమిస్తామని తెలిపారు. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## అంజలికి సన్మానం

రాయికల్, ప్రభాతవార్త



ఆర్టికల్ 317రద్దు కోసం గత సంవత్స రం కరీంనగర్‌లో చేప ట్టిన బండి సంజయ్ జాగరణ దీక్షలో పోలీసుల దాడిలో వీరోచితంగా పోరాడి గాయపడ్డ, భారతీయ జనతా పార్టీ పోరాటయోధురాలు భాజాపా జగిత్యాల జిల్లా మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు సామల అంజని ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా పరా మర్శించి, సన్మానించారు. తనకు ఎల్లప్పుడూ బీజేపీ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం, భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, కన్వీనర్ చిలకమర్రి మదన్‌మోహన్, కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, ముత్యంరెడ్డి, సతీష్, మహేష్, శంకర్, నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇపీఎఫ్ స్కీం నుండి కనీస పెన్షన్ రూ.6వేలు చెల్లించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



అసంఘటిత రంగంలోని ప్రావిడెంట్ ఫండ్ స్కీం నుండి పెన్షన్ పొందుతున్న బీడీ కార్మికులకు రూ. 6వేల కనీస పెన్షన్ చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ డిమండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీడీ వర ్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం డివిజన్ కేంద్రంలోని సి.ప్రభాకర్ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు సామల్ల మల్లేశం, కార్యదర్శి సుతారి రాములు మాట్లాడుతూ 2022నవంబర్ 4న సుప్రీంకోర్టు తీరు ్ప ప్రకారం ఉద్యోగ భవిష్యత్తు నిధి నుండి రూ. 6వేలు కనీస పెన్షన్ చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ ఈపీఎఫ్ నిధుల్లో లోటును సాకుగా చూపిస్తూ ఆదేశాల జారీ చేయాలేదని, 2014సవరణలను అనుసరించి కేవలం కార్మికులు వెయ్యి రూపాయలు పెన్షన్ పొందుతూ ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్ర కేబినేట్ నిర్ణయం ప్రకారం ఎలాంటి ఆంక్షలు లేకుండ సొంత స్థలం ఉన్న బీడీ కార్మికులందరికీ ఇళ్ల నిర్మాణం కోసం రూ. 3లక్షలు ఆర్థికసాయం అందించాలన్నారు. బీడీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ల కార్యాలయాల ముందు ఆందోళన చేయాలని తీర్మాణించామన్నారు. ఈ కార్యక్రమంలో బీడీ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు బోగ గోవర్దన్, నాయకులు స్వామి, ముత్రం, భూమయ్య, లక్ష్మణ్, గంగారెడ్డి, అనసూర్య, రాధ, ఉస్మాన్, రఫీక్, భానుచందర్, గంగాదర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సందర్శన

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని కుమ్మరిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కుడుకల రవీందర్ సోమవారం సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థుల యొక్క ప్రగతి, సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు టీఎల్ఎంను ఉపయోగిస్తూ సులభ పద్దతిలో బోధించడం జరుగుతుందని, ఈ విధానంతో విద్యార్థులు తొందరగా బోధన అంశాలను నేర్చుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి పనులు పరిశీలించి, పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుట్ట సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**కోరుట్ల వార్త**

## నూతన పెట్రోల్‌బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలో బ్లాక ్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్ ఆధ్వర ్యంలో ఏర్పాటు చేసిన నూతన బారత్ (ఫిల్లింగ్ స్టేషన్) పెట్రోల్‌బంక్‌ను ఆదివారం రాత్రి ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నుండి గోదావరిఖనికకి వెళ్లే మార్గంలోఉన్న ఈ పెట్రోల్ బంక్ పట్టణంలోని ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో అందుబాటులోఉంటుందని ఆయన అన్నారు. భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, మంథని కౌన్సిలర్లు పెండ్రు రమ సురేశ్‌రెడ్డి, చొప ్రకట్ల హన్మంతరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, ఒడ్నాల శ్రీనివాస్, భండారి ప్రసాద్, వేల్పుల పోచం,పోలు శివ, నూకల బానయ్య, శంకర్‌గౌడ్‌తో ఇందారపు అనిల్ తదితరులు ఉన్నారు. పలువురు పాల్గొన్నారు.

## ఎల్-8కెనాల్ పూడికతీత పనుల పర్యవేక్షణ

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్‌లో జరుగుతున్న ఎల్-8 కెనాల్ పూడికతీత పనులను సోమవారం మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెనాల్‌పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అన్నారు. ఈ పనులు పూర్తి అయితే రైతులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్‌లో కోరుట్ల యువకుల ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



హైదరాబాద్‌లోన జరిగిన తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ఇంటర్ డిస్టిక్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్ ఇక్రుఫైడ్ - ఆన్ ఇక్స్‌ఫైడ్‌లో పాల్గొని కోరుట్లకు చెందిన మై ఫిట్ క్లబ్ జిమ్ యువకులు పతకాలు సాధించారు. పట్టణానికి చెందిన ఠాకూర్ ప్రవీణ్‌సింగ్ 63కిలోల బరువు విభాగంలో, 95కిలోల బరువు రెండవ స్థానం, మణిదీప్ 74కిలోల బరువు 80కిలోల బరువు విభాగంలో బెంచ్ ప్రెస్ నాలుగవ స్థానం సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదరి ్శ గాండ్ల శ్రీనివాస్, స్టేట్ కార్యదర్శి గాండ్ల రాజు, జిమ్ నిర్వాహకుడు చరణ్‌లు అభినందించారు.

# జగిత్యాల వార్త

# కంటి శస్త్ర చికిత్సలు విజయవంతం

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీపి,షుగర్ వ్యాధి పరీక్షలు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బిపి,షుగర్ వ్యాధి పరీక్షలు నిర్వహిస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ తాటిపాముల సురేష్ కుమార్ అన్నారు.లయన్స్ క్లబ్,పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం జగిత్యాల పట్టణంలోని మార్కాండేయ ఆలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా,వారిలో 120 మందికి మోతె బిందు ఆపరేషన్లు అవసరమని నిర్ధారించారు.దీంతో వారికి రేకుర్తి ఆసుపత్రి కంటి చికిత్స చేయించారు.జగిత్యాలకు చేరుకున్న వారికి లయన్స్ క్లబ్,పద్మశాలి సేవా సంఘం నాయకులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సర్వేంద్రియం నయనం



ప్రధానమని,కంటి జబ్బులు రాకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా రానున్న రోజుల్లో బిపి,షుగర్ వ్యాధుల పరీక్షలు,సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నేత్రదానం చేయాలని అలాగే బ్రతికున్న సమయంలో రక్తదానం చేస్తూ ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని తెలిపారు.పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్ కబ్ల్ ఆధ్వ ర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ ఏర్పాటు చేయడం ఆనందకరంగా ఉందన్నారు. భవిష్య త్తులో లయన్స్ క్లబ్ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మరిన్ని ఇలాంటి మెగా సేవా శిబిరాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా బాధ్యులు శ్రీరాముల సుదర్శన్, లయన్స్ క్లబ్ కార్యదర్శి అభిలాష్, కోశాధికారి గుండేటి గంగాధర్,పద్మశాలి సేవా సంఘం కార్యదర్శి తాటిపాముల వినోద్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్,లయన్స్ క్లబ్ డైరెక్టర్లు వడ్లగడ్డ శంకర్,కిష్టంపేట మాజీ సర్పంచ్ తంగెళ్ల రమేష్,రవిచందు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు,భవనాల శాఖలో ఉద్యోగాలను ప్రకటించిన సీఎం కేసీఆర్

### సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఉద్యోగులు

*కరీంనగర్,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు,భవనాల శాఖలో ఉద్యోగాల ప్రకటన చేసిన నేపథ్యంలో,ఆ శాఖ ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. సోమవారం నగరంలోని రోడ్లు భవనాల శాఖ ఉప కార్యనిర్వహణ కార్యాలయంలో, సీఎం కేసీఆర్ చిత్రపటానికి,ఉద్యోగులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆర్‌ఆండ్‌బి ఇంజనీర్స్ కరీంనగర్ సర్కిల్ అధ్యక్షుడు పి సత్యనారాయణ మాట్లాడుతూ గత నెలలో ఉన్నత స్థాయి అధికారులతో సీఎం సమావేశమై,పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలిపారు.రోడ్లు భవనాల శాఖ పునర్ వ్యవస్థీకరణ చేయాలని సీఎం ఆదేశించారని పేర్కొన్నారు.ఈ నెల 10వ తేదీన జరిగిన కెబినేట్ సమావేశంలో 472 పోస్టులకు ఆమోదం పొందినట్లు వెల్లడించారు.అందులో మూడు సీఈ పోస్టులు,12 ఎస్ఈ పోస్టులు,13 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు,102 డీఈ,163 ఏఈ,22 డివిజన్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులు మంజూరు అయ్యాయని తెలిపారు.70 ఏళ్లుగా జరగని న్యాయం తెలంగాణ రాష్ట్రంలో జరిగిందని అన్నారు.ఉద్యోగులు ప్రమోషన్లు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని,ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా ప్రమోషన్లు లభిస్తాయని హర్షం వ్యక్తం చేశారు.సీఎం నిర్ణయం ఆనందాన్ని కలిగించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.సత్యనారాయణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.జగదీశ్వర్,సి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

*కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:*



హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవినీతి నిరోధక వారోత్సవాల్లో భాగంగా, “అవినీతి నిర్మూలనలో విద్యార్థుల పాత్ర” అనే అంశంపై వ్యాసరచన పోటీలను,సోమవారం నిర్వహించడం జరిగిందరని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దనపురి సాగర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి మధుసూదనాచారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పిల్లలు ప్రశ్నించే తత్వాన్ని అలవచ్చుకోవాలని అన్నారు.ఏ విషయమైనా లోతుగా ఆలోచించి,క్షుణ్ణంగా పరిశీలించి అర్థం చేసుకోవాలని తెలిపారు.అనంతరం సాగర్ మాట్లాడుతూ భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చూడాలంటే,అవినీతి అనేది ఏ రూపంలో ఉన్న కూకటి వేళ్లతో తొలగించాలని,విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు.ప్రభుత్వ ఉద్యోగులు సేవలు అందించడంలో ముందుండాలని అన్నారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు,ఎంఈఓ బహుమతులను అందజేశారు.

## డ్రైనేజి నిర్మాణానికి స్థల పరిశీలన

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*

ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలోని వట్టివాగు సమీపంలోని మడెలయ్య దేవాలయం వద్ద డ్రైనేజి నిర్మాణానికి వార్డు కౌన్సిలర్ అంగడి పురుషోత్తం రజక సంఘ సభ్యులతో కలిసి సోమవారం స్థల పరిశీలన చేశారు. కాగా డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు రజక సంఘ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి తపస్ వినతి

*జగిత్యాల,ప్రభాతవార్త :*



విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జగిత్యాల జిల్లా శాఖ సోమవారం వినతి పత్రం సమర్పించింది.ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా జగిత్యాలకు విచ్చేసిన ఆయనను చల్‌గల్ లోని విడిదిలో కలిసి పలు ఉపాధ్యాయుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని సిపిఎస్ విధానాన్ని రాష్ట్రంలో రద్దు చేయాలని ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ఆయనను కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాదరావు,రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు ఆయిల్నేని నరేంధర్ రావు,ఉపాధ్యాక్షుడు వొడ్నాల రాజశేఖర్,రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటరమణరావు,రాష్ట్ర బాధ్యులు గడ్డం మైపాల్‌రెడ్డి,ఎలిగేటి రాజేంద్రప్రసాద్,లింబగిరి స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి జివి.రామకృష్ణ,జగిత్యాల మండల పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుర్మాచలం రఘునందన్, ఎస్.రాజేంధర్,నాగమల్ల రమేష్, రజనీకాంత్, గంగారెడ్డి, జిల్లా నాయకులు రఘుపతి రెడ్డి,చంద్రశేఖర్, తిరుమల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన విజయరమణా రావుకు సన్మానం

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



టిపిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావుకు ఘన సన్మానం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని చీకురాయి రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయరమణా రావుకు శాలువా కప్పి, పూలమాలలు వేసి, స్వీట్లు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సెలర్ భూతగడ్డ సంపత్, టి.సుభాష్ రావు, తాడూరి శ్రీమాన్, గౌరెడ్డిపేట సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, సర్వర్ పాషా, ఎ.సంతోష్, నరేష్ తదితరులున్నారు. రానున్న రోజుల్లో విజయ రమణా రావుకు మరిన్ని ఉన్నత పదవులు దక్కాలని వారు ఆకాంక్షించారు.

## జనసేన జగిత్యాల ఇంచార్జీగా జనార్ధన్

### ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ఇంచార్జీ శంకర్‌గౌడ్

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*



రాబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని 32 అసెంబ్లీ నియోజక వర్గాలకు ఇంచా ర్జీలను నియమిస్తూ జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ నేమురి శంకర్‌గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు.ఇందులో భాగంగా జగిత్యాల నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీగా జగిత్యాల పట్టణం గాంధీనగర్‌కు చెందిన బెక్కం జనార్ధన్ నియమితులయ్యారు.తన నియామకానికి కృషి చేసిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌కు జనార్ధన్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,పార్టీ విధానాలు ప్రజలకు వివరిస్తానని అన్నారు.

## సింగరేణి ద్వారా అభివృద్ధి పనులను చేపట్టండి

### - సిఅండ్‌ఎండిని కోరిన ఎమ్మెల్యే

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి ద్వారా రామగుండం ప్రాంతంలో అభివృద్ధి పనులను చేపట్టాలని సంస్థ సిఅండ్‌ఎండి ఎన్.శ్రీధర్‌ను హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సోమవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి జవహర్‌నగర్ సెంటర్, పరుశరాంనగర్ మీదుగా డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఉన్న రోడ్డు, తిలక్‌నగర్ నుంచి అభినవ్ జ్యోతి స్కూల్ వరకు, ధర్మ శాస్త్ర ఆశ్రమం వద్ద ఖాళీ స్థలంలో బోయి పార్కు అభివృద్ధి చేయాలని కోరారు. రమేష్‌నగర్ సెంటర్ నుంచి విఠల్‌నగర్ పోస్టాఫీస్ వరకు సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రైన్‌లతో పాటు రోడ్డు నిర్మాణం, ఎల్‌బినగర్ నుంచి రమేష్‌నగర్ సెంటర్ వరకు సైడ్ డ్రైన్‌లతోపాటు రోడ్డు నిర్మాణం, ఎల్‌బినగర్ నుంచి రమేష్ నగర్ సెంటర్ వరకు సైడ్ డ్రైన్‌లతోపాటు రోడ్డు విస్తరణ చేయాలని, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ఆర్జీ 1 జిఎం కార్యాలయం వరకు సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రైన్‌లతోపాటు రోడ్డు విస్తరణ చేయాలని, అదేవిధంగా ఆయా ఏరియాలో పలు అభివృద్ధి పనులను చేపట్టాలని ఆయనకు విన్నవించారు. సిఅండ్‌ఎండి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే చందర్ తెలిపారు.

**ఎమ్మెల్యే పరామర్శ...**

సీనియర్ పాత్రికేయులు బొంకూరి మధు కుమారుడు పవన్ సాయి అనారోగ్యంతో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సోమవారం ఎమ్మెల్యే చందర్ పరామర్శించారు. పవన్ సాయి త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు.




# మల్యాలకు చేరుకున్న బండి సంగ్రామ యాత్రకు ఘన స్వాగతం

మల్యాల, ప్రభాత వార్త:

బిజెపి చీఫ్ బండి సంజయ్ చేపట్టిన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర సోమవారం రాత్రి మల్యాల మండలంలో చేరుకుంది. దీంతో బిజెపి శ్రేణులు ఆయనకు మండలంలోని రాజారం కెనాల్ సమీపంలో ఘన స్వాగతం పలికారు. జగిత్యాల పట్టణంలో యాత్ర అనంతరం మల్యాల మండలం చేరుకుంటున్న సందర్భంగా రాజారం వద్ద పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజారం వద్ద మహిళలు మంగళ హారతులతో పూలమాలలతో స్వాగతం పలికారు. అనంతరం బిజెపి జెండాను ఆవిష్కరించారు. బండి చేపట్టిన సంగ్రామ యాత్ర మండలంలోని రాజారం నుండి నూకపల్లి మల్యాల క్రాస్ రోడ్డు అనంతరం కొండగట్టులో బస చేయనున్నారు. మంగళవారం ఉదయం



తిరిగి ప్రారంభించే పాదయాత్రకు ముందు పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో మాట్లాడిన అనంతరం మీడియా సమావేశం నిర్వహించి కొండగట్టు నుండి తిరిగి 15వ రోజు పాదయాత్రను పూర్తి చేసుకోనున్నట్లు తెలిసింది.

**- బండి యాత్రలో బహిరంగమైన వర్గ పోరు....**

కాగా బండి పాదయాత్ర సంద ర్భంగా మల్యాల మండలంలో వర్గ పోరు బహిర్గతమైందని బాహా టంగా విమర్శలు వస్తున్నాయని, ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు రెండువర్గాలు పోటీ పడ్డాయని గుసగుసలాడుతున్నారు. మాజీ మంత్రి దేవయ్య, మాజీ ఎమ్మెల్యే శోభ పేరిట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఇందుకు నిదర్శనంగా నిలవడం చర్చనీయాంశమైంది. అంతేకాకుండా వర్గ పోరు మూలంగా పార్టీకి సంబంధించిన సమాచారాన్ని కూడా పూర్తి స్థాయిలో చేరవేయలేదన్న అంశంకూడా ఇందుకు బలంగా చేకూరింది. తమకు పర్యటనకు సంబంధించి సమాచారాన్ని కూడా ఇవ్వలేదని ఓ ప్రజా ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు.

## గర్బిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

రామడుగు ప్రభాతవార్త:



గర్భంతో ఉన్న స్త్రీలు ఎప్పటికప్పుడు పౌష్టికాహారం తీసుకుంటూ తగిన జాగ్రత్తలు పాటించాలని అంగన్‌వాడి సూపర్‌వైజర్ జయప్రద కోరారు. సోమవారం రంగసాయిపల్లి గ్రామంలో అంగన్‌వాడి సెంటర్ 1 లో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు చేసిపండ్లు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెలలు నిండిన గర్భణీ మహిళలుఒకచోటనే ఉండకుండా ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుని ఉదయం సాయంత్రం వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాదు పద్మ, పంచాయితీ కార్యదర్శి అంగన్‌వాడి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థిని

రామడుగు ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఈ నెల 3 నుండి 5 వరకు వరంగల్ జిల్లా పైడిపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ విద్యా సంస్థకు చెందిన ఐ. శ్రీవల్లిక 10 వ తరగతి విద్యార్థిని రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చింది. కాగా ఈ నెల 14 నుండి 18 వరకు బీహార్ రాష్ట్రంలోని సరేన్ లో జరిగే సబ్‌జూనియర్ అండర్ -15 హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ జట్టు ఎంపికైందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అద్యక్ష, ప్రధాన కార్యదర్శిలు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేని లక్ష్మణ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీవల్లిక ఎంపిక పట్ల ఒలంపిక్ అసోసియేషన్ అద్యక్ష, కార్యదర్శిలు నందేల్ల మహిపాల్, జి. జనార్దన్ రెడ్డి, డివైఎస్ఒ రాజీవీరు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యాక్షులు,ఆనంద్‌కుమార్, బోయినిపల్లి రమణరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి, ప్రభాకర్, సంఘ బాద్యులు కృష్ణహరి, ప్రేమ్, శ్రీనివాస్.బి (కోరుట్ల) సాగర్, సురేందర్, కోచ్ వెంకటేష్, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.



## చాకలి ఐలమ్మ సేవలు కొనియడలేనివి

**-ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



చాకలి ఐలమ్మ చేసిన సేవలు కొనియాడలేనివని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తెలిపారు. మండలంలోని వర్షకొండ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా విగ్ర హాన్ని ఎమ్మెల్యే కల్వ కుంట్ల విద్యాసాగర్‌రావు సోమ వారం ఆవిష్క రించారు. కాగా విగ్రహాన్ని స్వంత డబ్బులతో ఏర్పాటు చేసిన మీరా పెద్దోళ్ల రాజేంధర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆందరూ ఐక్యతతో ఉండడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. అనంతరం మల్లన్న జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాజాల భీమేశ్వరి, ఎంపిటిసిల పోరం మండలాధ్యక్షుడు పొనకంటి వెంకట్, సర్పంచ్‌లు దొంతుల శ్యామల, సంగం సాగర్, ఆవుల మహేష్, ఉపసరప ంచ్ లక్ష్మణ్, ఎంపిటిసి జలేష్, మాజీ ఎంపిపి దేవేంధర్, నాయకులు జెడి సుమన్, తలారి ఆనంద్, తుకారం, గంగాధర్‌లు పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలి

రామడుగు ప్రభాతవార్త:



బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ తలపెట్టిన ప్రజా సంగ్రామ యాత్ర 5వ విడత ముగింపు సభను విజయవంతం చేయాలని బిజేపి నాయకులు కోరారు. ఇందుకు సంబందించిన ఆహ్వానపత్రికను గోపాల్‌రావుపేట గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజేపి నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ ఎస్ఆర్ఆర్ గ్రౌండ్‌లో జరిగే ముగింపు సభను అత్యదికంగా ప్రజలు కార్యకర్తలు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లి మాజీ కన్వీనర్ జిన్నారం విద్యాసాగర్, శక్తికేంద్రాల ఇంచార్జీలు, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్,దళిత మోర్చా జిల్లా ఉపాద్యాక్షులు కొలపురి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పొచంపల్లి నరేష్, దళిత మోర్చా మండల అద్యక్షులు చంటి జితేందర్, బూత్ కమిటి అద్యక్షులు బండారి శ్రీనివాస్, పల్లపు చిరంజీవి, జిన్నారం కోటేశ్వర్ తదితరులు పాల్గోన్నారు.

## నాటుసారాయి తయారీదారుకు లక్ష జరిమానా

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ఎకై ్సజ్ సర్కిల్ పరిధిలోని వివిరావు పేట గ్రామానికి నాటుసారా తరలిస్తూ గతంలో పట్టుబడిన రాయికల్ మండలానికి చెందిన తాట్లవాయి గ్రామస్థురాలు బానోతు లక్ష్మి అనే మహిళను మల్లాపూర్ తహసీల్దార్ ముందు ఒక లక్ష రూ.ల పూచికత్తుపై ఒక సం.ల కాలం



పాటు బైండోవర్ చేసినట్లు మెట్‌పల్లి ఎక్సైజ్ సిఐ రాధ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ బానోతు లక్ష్మి తన ధోరణి మార్చుకోకుండా నాటుసారా తయారుచేసి వివిరావు పేటకు తరలిస్తూ ఈనెల 3న పట్టుబడగా కేసు నమోదు చేసి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు మల్లాపూర్ మండల మెజిస్ట్రేట్ నిందితురాలికి రూ.ఒకలక్ష జరిమానా విధించగా సోమవారం రూ.ఒక లక్ష ను నిందితురాలు ప్రభుత్వ ఖజానాకు జమ చేసి ఇకపై నాటుసారా తయారు చేయబోనని ఇదే తన మొదటి తప్పుగా భావించి క్షమించాలని ఆర్జ్ంచగా మండల తహసీల్దార్ నిందితురాలిపై ఉన్న కేసును కొట్టివేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ఎవరైనా నాటుసారా తయారీ, రవాణా, అమ్మకాలు జరిపితే కఠిన చర్యలుంటాయని నాటుసారా తయారీ, అమ్మకాల గురించి ఏమైనా సమాచారం తెలిస్తే ప్రజలు తమకు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కాగా నాటుసారా రవాణా కేసులో చాకచాక్యంగా వ్యవహరించిన హెచ్‌సి వహీద్, కానీస్టేబుళ్లు రాంచందర్, అఫ్రోజ్, సతీస్, రవి, తిరుపతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై మజీద్, సమ్మయ్యలు పాల్గొన్నారు.

## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం సిఐగా బాధ్య తలు స్వీకరించిన వై.చంద్ర శేఖర్ గౌడ్ రామగుడం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రామగుండం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పోలీస్ కమీషనర్ ఛాంబర్‌లో సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డిని రామగుండం సిఐ వై.చంద్రశేఖర్ గౌడ్ కలిసి మొక్క అందజేశారు. అధికారులను సమన్వయ పరుస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి, 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై పని చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

## మున్నూరు కాపుల ఐక్యత కొరకు చైతన్య యాత్ర

**- కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్**

**- రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రాష్ట్రంలో అత్యధిక శాతంలో మున్నూరు కాపులు ఉన్నా... ఆశింఇన రీతిలో ప్రయోజనాలు ప్రభుత్వం నుంచి అందడం లేదని, మున్నూరు కాపుల్లో ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఉద్దేశ్యంతో చైతన్య యాత్ర చేపట్టనున్నట్లు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య తెలిపారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జిల్లా అధ్యక్షులు అమిరిశెట్టి రామస్వామి, యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి, వివేక్ పటేల్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని మూడు నియోజక వర్గాల్లో చైతన్య యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. 19వ తేదీన వేముల వాడలో చైతన్య యాత్ర ప్రారంభం అవుతుందని, డిసెంబర్ 19న వేములవాడ పుణ్యక్షేత్రం లో చైతన్య యాత్ర ప్రారంభమై, 22న పెద్దపల్లి కేంద్రంకు చేరుకుంటుందని తెలిపారు. యాత్రకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మున్నూరు కాపు జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్, నియోజక వర్గ కో ఆర్డినేటర్ తూముల శ్రీనివాస్ పటేల్, పట్టణ అధ్యక్షులు వరాల సంపత్, నాయకులు ఎడ్ల సతీష్, ఆకుల సదయ్య, మల్లేష్ పటేల్, పెండ్యాల కరుణాకర్, మీసాల సత్యనారాయణ తదితరులున్నారు.

# రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతం

**- రైతులను పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు**
**- రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే**
**- కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తుమల్లయ్య**

చొప్పదండి ప్రభాతవార్త:

పిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలోకాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో మరింత బలపడనుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తు మల్లయ్య అన్నారు కరీంనగర్ జిల్లా నుండి ఆయనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం కావడంతో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను విస్మరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయడంలో విఫలమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ప్రకటించకపోవడం సరి కాదని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్‌పార్టీ ప్రజలకు పూర్తిగా విరక్తి కలిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఎస్ రాజశేఖం రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయంలో రైతులకుఒకేసారి రుణమాఫీ చేసి రైతులను ఆదు కున్నారని అన్నారు. రాష్ట్రంలోని రైతులు రుణ మాఫీలు కాకపోవడంతో అప్పుల ఊబిలో ఉన్నారని అన్నారు. బడుగు బలహీన వర్గా లకు సమన్వయం దక్కాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్య మవు తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ప్రజాధారణ పెరిగిందని అన్నారు.



రాష్ట్ర ప్రభు త్వంలో అవినీతి పెరిగిందని ఆరో పించారు. స్వాతంత్ర ఉద్యమం నుంచి కాంగ్రెస్ పార్టీకి దేశంలో మంచి గుర్తింపు ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మని తెలిపారు. రేవంత్ రెడ్డి పాదయాత్రలో ప్రజా సమస్యలను తెలుసు కున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నారని అన్నారు. కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందని అన్నారు. తనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు పిసిసి రాష్ట్ర అద్యక్షులు రేవంత్ రెడ్డికి ఎన్నినకు సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సంగ్రామయాత్ర ముగింపు గోడ పత్రిక ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త:



ఈనెల 15న కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించే ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు గోడ పత్రికను పట్టణశాఖ అద్యక్షులు బత్తిని ప్రశాంత్ ఆద్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ ఆవిష్కరించారు. ముగింపు యాత్రకు బారీ ఎత్తునప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, మహిళా నాయకురాలు దండే రమాదేవి, మంచికట్ల మలేష్, గుర్రం సమర్, రాజన్నల రాజు, సంబారి వెంకటరమణ, రొడ్డవేణి రాజు, రాజన్నల తిరుపతి, తాడూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులకు ప్రజలకు తప్పని ఇబ్బందులు

**- మరుగుదొడ్లు వినియోగంలో లేక ఇబ్బందిపడుతున్న ప్రయాణీకులు**

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో గతంలో నిర్మించిన మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకొని నిరుపయోగంగా మారి సుమారు రెండు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉండి పలుమార్లు మీడియా ద్వారా అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకుపోగా కొద్ది నెలల క్రితం ఆర్టీసీ ఆధ్వర్యంలో కాంట్రాక్టుకు ఇచ్చి మరుగుదొడ్లను వినియోగంలోకి తెచ్చే పనులను మొదలు పెట్టి ఇప్పటి వరకు వినియోగంలోకి తేలేదని ప్రయాణీకులకే కాకుండా ఆర్టీసీ కార్మికులు సైతం ఇబ్బందులు పడుతున్నారని మూత్రశాలకు, మలవిసర్జనకు వెళ్ళడానికి మగవారికే ఇన్ని ఇబ్బందులు ఉంటే మహిళా ఆర్టీసీ కార్మికుల పరిస్థితి గాని మహిళా ప్రయాణీకుల పరిస్థితి ఏమిటని వెంటనే మరుగుదొడ్లను మూత్రశాలలను వినియోగంలోకి తేవాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్ డిమాండ్ చేశారు.

## వైఎస్ఆర్‌టిపి నేతల నిరసన

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో వైఎస్‌రాజశేఖర్ రెడ్డి విగ్రహం ముందు వైఎస్ఆర్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఈ మేరకు షర్మిల చెపట్టిన ప్రజా ప్రస్థాన పాదయాత్రకు హైకోర్టు అనుమతి ఇచ్చినప్పటికి పాదయాత్రను నిలిపివేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ దోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జీ తడగొండ సత్యరాజ్‌వర్మ, పెద్దపల్లి నియోజక వర్గ ఇంచార్జీ పెద్దు లక్ష్మినారాయణ, చొప్పదండి మండల అద్యక్షులు సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, జూలపల్లి అద్యక్షులు కొమ్ము రాజయ్య యాదవ్, పార్టీ నాయకులు రేకులపల్లి మల్లారెడ్డి, దామేర వెంకటరమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు డ్రీమ్ లీడర్ వినియోగం ద్వారా అధిక లాభం

**జూలపల్లి వ్యవసాయ అధికారి ప్రత్యూష**

ఎలిగేడు,ప్రభాతవార్త :



రైతులు డ్రీమ్ సీడరు ఉపయోగించి అధిక లాభాలు పొందాలని జూలపల్లి మండలం చీమలపేట గ్రామంలో డ్రీం సీడర్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో ప్రత్యూష మాట్లాడుతూ చీమలపేట గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందన్నారు. గ్రామానికి నాలుగు డ్రీమ్ లీడర్లు మంజూరయ్యాయని రైతులు గ్రామపంచాయతీలో పేరు నమోదు చేసుకుని 250 రూపాయలు చెల్లిస్తే డ్రీమ్ సీడర్‌లు కిరాయికి పొందవచ్చని సూచించారు. కావలసిన రైతులు గ్రామపంచాయతీలో పేరు నమోదు చేసుకోవాలని తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే డ్రీమ్ సీడను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి తోంటి పద్మ, వ్యవసాయ విస్తరణాధికారి జి.కిరణ్, మై సెక్రెటరీ సంధ్యారాణి, రైతులు సంపత్, కనకయ్య, రాయుడు, బుచ్చయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.




## తడి,పోడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనంకు అందించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

తడి, పోడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనంకు అందించాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య వార్డు ప్రజలకు సూచించారు. సోమవారం 38వార్డులో స్వచ్ఛ సర్వేక్షణ్ 2023, సఫాయి మిత్ర సురక్షలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తడి, పోడి, హానికరమైన చెత్తను వేరు మున్సిపల్ వాహనంకు అందించాలని అన్నారు. రోడ్లలపై చెత్తను వేయరాదని అన్నారు. ఇద్దరు గృహిణులకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గూడురి భాస్కర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రఘు, ఎఈ వరుణ్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సెస్ ఎన్నికల్లో బీసిలకు చైర్మన్ పదవి కేటాయించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సెస్ ఎన్నికల్లో బీసిలకు 8 డైరెక్టర్ స్ధానాలు, చైర్మన్ పదవీ కేటాయించాలని బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు అన్నారు. సోమ వారం మంత్రి కేటిఆర్‌ని కలిసి సెస్ డైరెక్టర్ స్ధానాలకు బీసిలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా హన్మండ్లు మాట్లాడుతూ బీసిలకు రిజర్వేషన్లు లేకపోవడంతో బీసిలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 60శాతం బీసి జనాభా ఉన్నందని, బీసి జనాభా దామాషా ప్రకారం బీసిలకు సీట్లు కేటాయించి సామాజిక న్యాయం చేయాలని అన్నారు.

## విజయరమణారావు సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు చింతకుంట విజయరమణారావును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా నియమితులైనందున సోమవారం పెద్దపల్లిలోని ఆయన స్వగృహంలో జూలపల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ ఉపసర్పంచి శ్రీనివాస్, బిసి సెల్ మండల ప్రెసిడెంట్ పెసర స్వామి ,కాంగ్రెస్ యూత్ మండల ఉపాధ్యాయుడు మహంకాళి అంజయ్య, అసెంబ్లీ సెక్రటరీ మమ్మిడి రవి, అమరగాని సాయిగౌడ్, కూసి మహేష్ లు పాల్గొన్నారు.

## బియ్యం వితరణ చేసిన ఉపసర్పంచ్

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన నిరుపేద మహిళ మడకంటి పోచవ్వ గత ఐదు రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని గ్రామ ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి పరామర్శించి తనవంతు సహాయంగా ఇరవై అయిదు కిలోల బియ్యం వితరణ చేసి బాధితులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి కోరారు.

# టీఆర్ఎస్ ఆరిపోయే దీపం

-- కేసీఆర్ ఎన్నికలప్పుడు ఇచ్చే పథకాలు, హామీలు అన్నీ మోసాలే

-- కేసీఆర్‌కి తెలంగాణ నినాదంతో బంధాలు తెగిపోయాయి

-- తెలంగాణ మట్టి బిడ్డలుగా ఈ అహంకార పాలన అంతం చేయడమే మన ఎజెండా

-- కేసీఆర్ సంకలో మానుకోటలో ఉద్యమకారులపై రాళ్ళు రువ్విన వారు

-- హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

టిఆర్ఎస్ పార్టీ ఆరిపోయే దీపం లాంటిదని ఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చే హామీలన్నీ మోసాలేనని తెలంగాణ ఉద్యమకారులపై రాళ్ళు రువ్విన వారు కేసీఆర్ సంకలో చేరారని హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ నేత ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు. నియోజకవర్గ బిజెపి ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జమ్మికుంట పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ నేత ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా బిజెపి ఇంచార్జీ ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.... బిజెపి నినాదం భారత్ మాతాకీ జై అనేది ఎంత ముఖ్యమో తెలంగాణలో జై తెలంగాణ కూడా అంతే ముఖ్యం అన్నారు. మానుకోటలో తెలంగాణ ఉద్యమకారుల మీద రాళ్ళు వేసి మా రక్తాన్ని చూసిన వారు కేసీఆర్ చంకన చేరారని దుయ్యబట్టారు. ఆయన పక్కన తెలంగాణ ద్రోహులు ఉన్నారు కానీ తెలంగాణ పేరు ఎత్తడానికి సిగ్గుపడుతున్నారని తెలిపారు. అందుకే టిఆర్ఎస్ పోయి బిఆర్ఎస్ వచ్చిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో రాజకీయ జేఏసిలో ప్రత్యక్షంగా పాల్గొన్న పార్టీ బిజెపి. సుష్మా స్వరాజ్ దగ్గర నుండి స్థానిక నేతల వరకు తెలంగాణకి మద్దతు తెలిపిపారని తెలిపారు. బొమమల గుడి దగ్గర అన్నదానం చేశామని సంస్కారం లేని వాళ్ళు గతాన్ని మర్చిపోయిన వాళ్ళు తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన వారు చిల్లరగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను మీతోనే ఉంటా వేరే దగ్గరికి పోతా అని మదిలోకి రానివ్వకండి పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యం దేశంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధి ఓ ప్రోటోకాల్ ఉంటుంది. దాన్ని అవమాన పరుస్తున్న వ్యక్తి కేసీఆర్. ఎక్కడున్నా ఎమ్మెల్సీకి నాలుగు పోలీస్ జీబులు ఇస్తారా..? కానీ ఈటల రాజేందర్ కుంగిపోవాలని హుజురాబాద్‌లో ఇస్తున్నారని కుంగిపోవాలని చూస్తున్నారని కానీ నేను కుంగేవాడిని కాదు పొంగే వాడినని అన్నారు. నన్ను కాపాడుకుంటే ప్రజలు కాపాడుతారు.... పోలీసులు కాదని కాపాడితే మన ధర్మం కాపాడుతుందన్నారు. హుజురాబాద్‌లో అన్ని రాజకీయ పార్టీలు ఒక కుటుంబం లాగ ఉండేవని ఇప్పుడు ఆ సంస్కృతిని చెడగొడుతున్నారని అన్నారు. నియోజకవర్గ నిధులు కావాలంటే మంత్రి దగ్గరికి పోయి సంతకం పెట్టిం చాలంట. ఈ 5 కోట్ల కంటే మా ఆత్మగౌరవం గొప్పదన్నారు. ఈటల వచ్చింది మోరీల కోసం కాదు కేసీఆర్‌ను బొందపెట్టి ఈ గడ్డ మీద బిజెపి జెండా ఎగురవేయడానికని తెలిపారు. అర్జున్‌కి పక్షి కన్నులా నాకు కనిపించేది కేసీఆర్ నియం తృత్వం, కేసీఆర్ ను ఓడించడం మాత్రమేనని అన్నారు. తెలంగాణ అబ్బ జాగీర్ కాదు కేసీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డినే ఎదిరించిన అసెంబ్లీలో నా స్పీచ్ చూడు నా వాడి వేడి నా కమిట్‌మెంట్ ఏందో తెలుస్తుందని హెచ్చరించారు.

**-- ప్రజా సంగ్రామ యాత్ర 5 విడతను విజయవంతం చేద్దాం...**

తెలంగాణ ఉద్యమం మొదటి సభ కరీంనగర్ జరిగిందన్నారు. ఉద్యమ వేదిక కరీంనగర్ అని ఈ కరీంనగర్ నుండి మరోసారి కేసీఆర్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిద్దామన్నారు. కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు పోయినా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, శంఖారావం ఉదాల్సిన సభ కరీంనగర్ సభ అని అన్నారు. కేసీఆర్ కేవలం నా మీదనే కాదు హుజురాబాద్ ప్రజల మీద కూడా పగ పట్టారని, నా మానేరు వాగును చెరపట్టారన్నారు. మానేరును చంపేశారని, నేను ఉన్నంత వరకు కాపాడుకున్న, కేసీఆర్ బంధువులే ఇసుక మీద కన్ను వేసి డబ్బుల కోసం వాగులు లేకుండా చేశారని, రోడ్లు అన్ని ఖతం పట్టించారన్నారు. అందరూ కలిసికట్టుగా ఉండండి. పదవులు వస్తాయి, వచ్చిన వారు ఒదిగి ఉండండి, ఒకరికొకరు గౌరవించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలు లేకుండా నాయకులు లేరు. కమిటీలో ఉండే వారికన్నా సీనియర్లు కూడా ఊర్లలో ఉంటారని వారిని గౌరవించుకోవాలన్నారు. పదవులు శాశ్వతం కాదు, పెద్ద మనసుతో పురోగమించాలన్నారు. నేను మీకు మచ్చ తేను.... నా పేరు చెప్పగానే మంచినీళ్ళు దొరికేలా బ్రతుకుతా, కాలికి ముల్లు గుచ్చుకుంటే పంటితో పికే విధంగా సేవ చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్, మండల అద్యక్షులు సంపెల్లి సంపత్ రావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి నుండి బిఆర్ఎస్ కు జంపు

**-- ఎమ్మెల్యే రసమయి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ సమక్షంలో సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. బిఎస్‌పి పార్టీ మానకొండూరు నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జీ సంగుపట్ల మల్లేశంతో పాటు సుమారు 100 మంది ముఖ్య బాద్యులు, కన్వీనర్లు గులాబీ గూటికి చేరగా ఎమ్మెల్యే రసమయి వారికి కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దీంతో మానకొండూరు నియోజకవర్గంలో బిఎస్‌పి పార్టీకి గట్టి దెబ్బే తగిలింది. ఈ సందర్భంగా సంగుపట్ల మల్లేశం మాట్లాడుతూ.... తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సిఎం కేసీఆర్ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని స్పష్టం చేశారు. గడిచిన 8 ఏళ్ళ కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత కేవలం కేసీఆర్ కే దక్కిందన్నారు. కేసీఆర్ స్థాపించిన బిఆర్ఎస్ ద్వారానే దేశం ఎంతో పురోగతి సాధిస్తుందనే విశ్వాసంతో పాటు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని మల్లేశం వివరించారు.



## ఫీల్డ్‌పై ఉన్నామండీ...

**- అజమాయిషీ చేసే అధికారి నుండి క్రిందిస్థాయి సిబ్బంది వరకు అదేమాట**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని కొన్ని ప్రభుత్వశాఖల అధికారులకు ఫీల్డ్‌పై ఉన్నామండి అనే మాట ఊత పదంలా మారిపోయిందని క్రింది స్థాయి సిబ్బందిని సైతం అజమాయిషీ చేసి పని చేపించాల్సిన అధికారులు కూడా ఇదే పదాన్ని ఉచ్చరిస్తున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మండలంలోని గోపాల్‌పల్లె గ్రామంలో సుమారు పదకొండు గంటల సమయం వరకు గ్రామ పంచాయతీ తాళం తీయలేదని పదకొండు గంటలకు పంచాయతీ కార్యదర్శి కార్యాలయానికి రావడం గమనించిన ఆ గ్రామస్తుడు అట్టి విషయాన్ని కెమెరాలో బంధించి సోషల్ మీడియాలో షేర్ చేయగా ఇట్టి విషయంపై ఆ పంచాయతీ కార్యదర్శిని వార్త దినపత్రిక విలేఖరి వివరణ కోరగా తను ఫీల్డ్‌పై వెళ్ళానని అందుకే గ్రామపంచాయతీకి తాళం వేసి ఉందని తాను డ్యూటీలోనే ఉన్నానని తగిన సిబ్బంది లేనందున ఆఫీసులో రికార్డులు ఉంటాయి కాబట్టి కార్యాలయానికి తాళం వేసి ఉందని సమాధానమిచ్చారు. కాగా మండలంలో గత నెలలో కొందరు పంచాయతీ సెక్రటరీలు ప్రజలు కార్యాలయానికి వచ్చి ఫోన్ చేస్తే ఫీల్డ్‌పై ఉన్నామండి అని చెప్పడం ఆ తర్వాత మళ్ళీ ఫోన్ చేస్తే అవార్డులను సాధించే పనిలో ఎంపిడివో ఆఫీసులో ఉన్నామని తెలిపారని వారికి ఇప్పటికీ ఫీల్డ్‌పై ఉన్నామండి అనే పదం ఊతపదంగా మారిపోయిందని వారిపై అజమాయిషీ చేసి అధికారులతో పని చేపించాల్సిన అధికారి కూడా ఫీల్డ్‌పై ఉన్నాననే మాటే తరచుగా చెప్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎప్పుడు కార్యాల యానికి వెళ్ళినా ఫీల్డ్‌పై ఉన్నామని చెబుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పై వియం మీ దృష్టికి వచ్చిందా అని ఎంపివోను ప్రశ్నించగా నెత్తికి చేతు పెట్టుకొని గోపాల్‌పల్లె కార్యదర్శి విషయంపై జిల్లా అధికారులకు సంజాయిషీ పత్రం రాస్తూ నిశబ్దంగా ఉండిపోయారు. ఇలా ప్రభుత్వంలోని పలు శాఖల్లో జరుగుతున్నట్టు అధికారులు, ఉద్యోగులు సమయపాలన పాటించకుండా ఇష్టం వచ్చినట్లుగా డ్యూటీలకు వస్తూ ఎవరైనా అడిగితే ఫీల్డ్‌పై ఉన్నామండి, ఫీల్డ్‌పై వెళ్ళామండీ అని చెప్పటం సర్వసాధారణంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అలాంటి ఉద్యోగులు పనితీరు మార్చుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఇండియన్, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శనలలో ప్రతిభ కనబరచాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తా చాటిన విద్యార్థినులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అభినందిస్తూ ఇండియన్, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శనలలో కూడా ప్రతిభ కనబరచాలని తెలిపారు. జిల్లా విద్యార్థినులు రాబోయే జనవరి మాసంలో నాగ్‌పూర్, అహ్మదాబాద్‌లలో నిర్వహించే 108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్, 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శనలలో కూడా ప్రతిభ కనబరచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఆకాంక్షించారు. ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం ఎఎన్‌సిఎస్‌టిసి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి పోటీలలో (2022-23గాను) సత్తా చాటిన ఇరువురు జిల్లా విద్యార్థినులను, గైడ్ టీచర్‌లను పాలనాధికారి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్, జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, డిసిఇబి సహాయ కార్యదర్శి ఎం.నరేష్, తదిత రులున్నారు.



# మన ఊరు మన బడి పనులు సకాలంలో పూర్తి చేయాలి

## కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

<u>కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:</u>



మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులను,ఈనెల 20లోగా పూర్తిచేసి స్కూళ్లను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమ వారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, ఇంజ నీరింగ్ శాఖ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, నోడల్ అధికారులతో మన ఊరు మనబడి,తొలిమెట్టు కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజం అభివృద్ధిలో విద్య ప్రధాన పాత్రను పోషిస్తుందని అన్నారు.అంతటి ప్రాముఖ్యత ఉన్న విద్యవిధానాన్ని మెరుగు పరచడంలో అధికారులు నిరంతర కృషి చేయాలని తెలిపారు.మన ఊరు మనబడి కార్యక్రమంలో బాగంగా జిల్లాలో ఎంపిక చేసిన 30 పాఠశాలల్లో పునరుద్దరణ పనులను వేగం వంతంగా చేపట్టి,ఈ నెల 20 లోగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు.పనులు పూర్తయిన వెంటనే ఇంజనీరింగ్ అధికారులు బిల్లులను ఎఫ్టిఓలో నమోదు చేయాలని సూచించారు.ప్రతి పాఠ శాలలో వంటగదీ, టాయిలెట్, కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్ మొదలగు పనులు పూర్తిచేయాలని పేర్కొన్నారు. పనుల్లో వెనకబడిపోయిన పాఠశాలల్లో రాత్రిం బవళ్లు పనులు జరిగేలా చూసి స్థానిక ప్రజాప్రతి నిధులతో పాఠశాలలను ప్రారం భించాలని పేర్కొన్నారు. పనుల నాణ్యతలో అధికారుల నిరంతర పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.పునరుద్దరణ అనంతరం ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించడంతో పాటు పాఠశాలలో పనికిరాని వస్తువులను పూర్తిస్థాయిలో తొలగిం చాలని తెలిపారు.పాఠశాలల అభివృద్ధితో పాటు, పునరుద్దరణ అనంతరం ఎదురయ్యే సమస్య లను పరిష్కరించుకునే దిశగా ఎస్ఎస్సి రివాల్వింగ్ నిధులను కూడా మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కోతుల బెడద అదికంగా ఉన్నచోట గ్రిల్స్ ఏర్పాటు చేయించాలని, పాఠశాలలో పచ్చుదనానికి ప్రాధా న్యత ఇవ్వాలని అన్నారు.పిల్లల్లో పఠన సామర్థ్యాలను మెరుగుపరిచేలా ప్రారంభించిన తొలిమెట్టు కార్యక్రమంపై, అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు.టీచర్లు నూతన విద్యావిదానాలను అవలంభించడంలో ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని అన్నారు.ఒకే విధమైన విద్యా విదానాన్ని అవలంభించి పిల్లల్లో శ్రద్ధను పెంపోం దించేలా చూడాలని తెలిపారు. ప్రత్యేకధికారులు ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ,న్యూమరసీ) విధానంపై ప్రతివారం సమీక్షించడంతో పాటు,క్షేత్రస్థాయిలో కార్యక్రమాల అమలు తీరును పరిశీలించాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్,జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్ రావు,పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస రావు,ఇంజనీరింగ్ శాఖ అధికారులు,నోడల్ అధికారులు,ఎంఈఓలు,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముదిరాజ్, గంగపుత్రులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

<u>చొప్పదండి ప్రబాతవార్త:</u>



ముదిరాజులు, గంగపుత్రులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రాగంపేట చెరువులో చెప పిల్లలను వదిలి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతియేటా చేప పిల్లలను ఉచితంగా అందిస్తుందని అన్నారు. తెలంగాణ రాకముందు త్రాగడానికి నీరు లేని పరిస్థితి అని కెసిఆర్ ఫలితం వల్ల అన్ని చెరువులు నీటితో కలకలలాడుతున్నాయనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, వైస్ ఛైర్మెన్ చీకట్ల రాజశేఖర్, కో ఆప్షన్ షఫిక్ రహమన్పాషా, టిఆర్ఎస్పార్టీ మండల శాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ గుంట రవి, గసికంటి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ నిర్మాణాలు చేపట్టకపోవడం విస్మయం

## - ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్

<u>గోదావరిఖని, ప్రభాతవార్త.</u>



రాజీవ్ రహదారిపై నిత్యం అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కొల్పోతున్న ప్రభుత్వం అవసరమున్న చోట ఫ్లైఓవర్ నిర్మాణాలు చేపట్టకపోవడం పట్ల ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఒక ప్రకటనలో విస్మయం వ్యక్తం చేశారు. గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్ల ఈ మూడు నియోజక వర్గాలు మాత్రమే తెలంగాణా రాష్ట్రంలో ఉన్నాయా అని ప్రభుత్వాన్ని ప్రకటించారు. వీళ్ల ఓట్లతోనే ముఖ్యమంత్రి అయ్యారా కెసిఆర్ గారూ అంటూ ప్రశ్నించారు. గజ్వేల్లో రెండు ఫ్లైఓవర్లు వేసుకున్నారు కానీ దేశానికే తలమానికమైన సింగరేణి బొగ్గు సంస్థ పరిధిలోని రామగుండం ఏరియా గోదావరిఖని బస్టాండ్ సమీపంలో, జిఎం ఆఫీస్ మూల మలుపు వద్ద రాజీవ్ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు, రోడ్డు భవనాల శాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో ఇప్పటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలు దాదాపు 80 మంది మృత్యువాత పడ్డారని ఆయన వెల్లడించారు. అందులో 20 మంది కార్మికులున్నారని తెలిపారు. వందలాది మంది ప్రమాదం భారీన పడ్డారని, ఆర్థికంగా ఎంతో నష్టం జరుగుతుందని, అయినప్పటికీ ఫ్లైఓవర్ నిర్మాణాలు చేపట్టకపోవడం ప్రభుత్వం చేతగాని తనమా... లేదంటే స్థాని ప్రజాప్రతినిధులు చేతగాని తనమా అని ప్రశ్నించారు. ఇకనైనా దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి పారిశ్రామిక రంగంలో అగ్రభాగాన ఉన్న రామగుండంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకైనా ప్రభుత్వం త్వరగా ఫ్లైఓవర్ నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇంకా నిర్లక్ష్యం వహిస్తే గతంలో చేసిన విధంగా కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టియుసి తరుపున ఫ్లైఓవర్ నిర్మాణాల కోసం ఎలాంటి పోరాటాలకైనా తాము సిద్ధమని హెచ్చరించారు.

# ప్రజావాణిలో సమర్పించిన అర్జిలను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

<u>పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.</u>

ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ప్రజావాణిలో సమర్పించిన అర్జిలను



సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్దీపక్లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జిలను స్వీకరించారు. ఈ రోజు ప్రజల నుంచి మొత్తం 77 దరఖాస్తుల స్వీకరించగా, రెవెన్యూ శాఖకు సంబంధించి (65) దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 65 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 12 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎఓ ప్రసాద్ తదితరులున్నారు.

# గణిత ప్రతిభా పురస్కారాల అందజేత

<u>ప్రభాతవార్త, ఇల్లందకుంట :</u>



ఇల్లందకుంట మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో గల ప్రభుత్వ పాఠశాలలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతి జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత ప్రతిభా పురస్కారాలను అందించారు. రెండు మండలాలలో 16 ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారని, ఈ ప్రతిభా పరీక్షను బహుళైచ్ఛక ప్రశ్నాపత్రము ద్వారా నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ప్రథమ, ద్వితీయ స్థానాలను కేజీబీవి ఇల్లందకుంట పాఠశాలకు చెందిన దోబిల రచన, ఆకారపు శ్రీవాణిలు కైవసం చేసుకోగా, వారికి నగదు బహుమతులుగా రూ. 1000, 500 లతో పాటు మెమెంటోలను అందించారు. మరో ఎనిమిది మంది విద్యార్థులకు కన్సోలేషన్ ప్రైజులుగా శంకర్నారాయణ డిక్షనరీలు, మెమెంటోలను ట్రస్టు వ్యవస్థాపకులు గంగిశెట్టి జగదీశ్వర్, స్థానిక ఎస్ఐ తోట తిరుపతి, పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జి.పద్మల చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన గణిత ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 177 దరఖాస్తులు

## కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

<u>కరీంనగర్,ప్రభాతవార్త:</u>

ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసమే,ప్రతివారం జిల్లాలో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు.సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి 177 దరఖాస్తులను,కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను,సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కారించాలని సూచించారు.పోలీస్ కమీషనర్ కార్యాలయనికి 7,మున్సిపాల్ కార్పోరేషన్కు 24,జిల్లా విద్యాధికారి కార్యాలయనికి 4,జిల్లా పంచాయతీ ఆఫీస్కు 9,ఆర్డిఓ ఆఫీస్కు 5,జిల్లా సంక్షేమ అధికారి 5,కరీంనగర్ రూరల్ తహసీల్దార్కు 5,కొత్తపల్లి తహసీల్దార్ 13,వివిధ



శాఖలకు 105 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్లు గరిమా అగర్వాల్,జివి.శ్యాం ప్రసాద్ లాల్,జడ్పీ సిఇఓ ప్రియాంక,మున్సిపాల్ కమీషనర్ సేవా ఇస్లావత్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డెకరేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

<u>తిమ్మాపూర్, ప్రభాత వార్త:</u>



కరీంనగర్ కార్పొరేషన్ పరిధీలోని అల్గునూర్లో సోమవారం డెకరేషన్ షాపును మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యాజమాని అనిల్ కుమార్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నల్ల శారద రవీందర్, సర్పంచ్ రావుల రమేష్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పాశం అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చాకచక్యంగా కిలాడీ లేడీని పట్టుకున్న పోలీసులు

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన ఓ వృద్దురాలికి మత్తుమందు ఇచ్చి మెడలో నుండి పుస్తెలతాడు అపహరించిన కేసులో కిలాడీ లేడీని వేములవాడ పట్టణ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. కేవలం నాలుగు రోజుల్లో కేసును చేధించారు. ఈ మేరకు వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన వృద్దురాలు సరోజనతో వీణవంక మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన హేమ



అనే మహిళ మాటలు కలిపి జ్యూస్‌లో నిద్రమాత్రలు ఇచ్చింది. వృద్దురాలు స్పృహ కోల్పోయిన తర్వాత ఆమె మెడలో నుండి 4 తులాల పుస్తెల తాడు దొంగిలించింది. హేమ తన భర్త మరొక వ్యక్తి సాయంతో హైదరాబాద్ మణప్పురం గోల్డ్ ఫైనాన్స్‌లో గొలుసు తాకట్టు పెట్టి లక్ష 30 వేలు తీసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వేములవాడ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి నిందితురాలిని సీసీ కెమెరా ఆధారంగా పట్టుకుని వారి వద్ద నుంచి లక్ష 200లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేవలం నాలుగు రోజుల్లోనే కేసును చేధించిన సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. అపరిచిత వ్యక్తులను ఎవరూ నమ్మవద్దని, వారిచ్చిన వస్తువులను తినవద్దని విజ్ఞప్తి చేశారు. ఏదైనా సమాచారం కావాలంటే రాజన్న ఆలయ ఎస్పీఎఫ్, పోలీసు సిబ్బందిని సంప్రదించాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సెస్ అభ్యర్థిగా జలగం ప్రవీణ్

**- ఏకగ్రీవ తీర్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సెస్ డైరెక్టర్ అభ్యర్థిగా జలగం ప్రవీణ్‌ను ఏకగ్రీవంగా ప్రకటించారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు సమావేశమయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్‌ను సెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తంగళపల్లి సెస్ డైరెక్టర్ అభ్యర్థిగా ప్రకటిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మనందరం ఐక్యంగా ఉండి సెస్ డైరెక్టర్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జలగం ప్రవీణ్‌ను గెలిపించుకుందామని తెలిపారు. మండలంలో ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, రైతులు, ప్రజలు తనను ఆదరించి సెస్ డైరెక్టర్‌గా భారీ మెజారిటీతో గెలిపించాలని జలగం ప్రవీణ్ కోరారు.

## నిరుపేద యువతి వివాహానికి ఆర్థికసాయం



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఎన్నారై బొల్లి కుమార్ రూపాయలు ఐదువేల ఆర్థికసాయం అందజేశారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన సుద్దాల దేవయ్య సంవత్సరం క్రితం అనారోగ్యంతో మృతిచెందగా దేవయ్య కూతురు వివాహం ఈ నెల 17వ తేదీన ఉండడంతో ఆర్థిక పరిస్థితిని నాకలం అక్షర సత్యం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఎన్నారై బొల్లి కుమార్ 5000 రూపాయలను వివాహ ఖర్చుల కోసం దేవయ్య కుటుంబానికి సోమవారం గ్రామ ఉపసర్పంచి చిర్రం తిరుపతి, చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ఎండీ అజీమ్, నాయకులు సిరికొండ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సుద్దాల దేవయ్య ముందుండి ఎంతగానో కృషిచేశారని గుర్తు చేశారు. మరింతమంది దాతలు ముందుకు వచ్చి వివాహానికి ఆర్థికసాయం అందజేయాలని కోరారు.

## అయ్యప్పస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**



**చందుర్తి, ప్రభాతవార్త :**
అయ్యప్పస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో సోమవారం జరిగిన అయ్యప్పస్వామి సామూహిక పడిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటూ వర్షాలు సకాలంలో పడి పంటలు సమృద్ధిగా పండి ఈ ప్రాంతం ఎల్లప్పుడూ సస్యశ్యామలంగా ఉండాలని అయ్యప్పస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. అయ్యప్పస్వామి దీక్షాపరులు 41 రోజుల పాటు స్వామివారి సేవలో పునీతులు కావడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం, చిలుక భూమేష్, దారం చంద్రం, దబ్బేటి వెంకన్న, దేవుడు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప సామూహిక పడిపూజ

**- అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ప్రాంగణం**



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన అయ్యప్ప సామూహిక పడిపూజ వైభవంగా జరిగింది. గూడెం గుట్ట గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పడిమెట్ల పూజ నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో చందుర్తి మార్మోగింది. అయ్యప్ప స్వాములతో పాటు ఇతర భక్తులు పడిపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్పకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, పీసీసీ కార్యదర్శి ఆది శ్రీనివాస్, జడ్పీటీసీ నాగం కుమార్, టిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నాల శ్రీనివాసరావు, నాయకులు పొద్దుపొడుపు లింగారెడ్డి, పులి సత్యంగౌడ్, కమలాకర్, చిలుక పెంటయ్య, గురుస్వామి మేడిశెట్టి రాజు, స్వామి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు, భక్తులు స్వామివారి పూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**- ఇంచార్జ్ తహసీల్దార్ సురేశ్ కుమార్**

**- రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో గస్తీ పెంచుతాం**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**



మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు గస్తీ నిర్వహిస్తూ ఇప్పటికే పలుమార్లు పలువురిపై కేసులు నమోదు చేయించి జరిమానాలు విధించడం జరిగిందని, ఇకపై అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మూడుసార్లు కంటే ఎక్కువగా పలాన్ల కట్టిన వారి వాహనాలను సీజ్‌చేసి మైనింగ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని ఇంచార్జ్ తహసీల్దార్ సురేశ్ కుమార్ హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఎన్నిసార్లు అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడ్డా నాయకులతో అధికారులపై ఒత్తిడి తెచ్చి ఒక్క ఫోన్ కాల్ చేసి నామమాత్రం చలానా కట్టి వాహనాలను విడిపించుకుంటామన్న భరోసాతో పోలీసు రెవెన్యూ అధికారులు ఎన్నిసార్లు పట్టుకొని కేసులు పెట్టినా ఎన్ని చలానాలు విధించినా అక్రమ ఇసుక రవాణా ఆగకపోగా ఇక్కడి నుండి జిల్లా సరిహద్దులు దాటిపోతుందని ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే సామాన్యుడి ఇంటి నిర్మాణ అవసరాల కోసం ఇసుక తేకుండా అడ్డుకుంటారా వారి అవసరాలకు సమయానికి డీడీ కట్టుకున్నాకే ఇసుక తెచ్చుకోవడం సాధ్యపడుతుందా అని ఈ మధ్యకాలంలో ఓ ప్రజాప్రతినిధితో అడ్డుకున్న వారికి ఇసుకాసురులు బెదిరింపు ఫోన్లు చేపించినట్లు సమాచారం. ఆర్ఐపై దాడి చేయడానికి వెనకాడని అక్రమ ఇసుక రవాణా చేసేవారితో మాకెందుకులే అని ఎవరు అడ్డుకునే ప్రయత్నం చేయటం లేదని గతంలో ఎన్నోసార్లు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన వారు ఆవేదన వ్యక్తం చేశారు. కానీ నేరుగా ఇంచార్జ్ తహసీల్దార్ సురేశ్ కుమార్ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో ఇప్పటికైనా ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడనుందని పలువురు భావిస్తున్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేయాలి

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు మంగళవారం నాడు చేపట్టబోయే ధర్నాను విజయవంతం చేయాలని వేములవాడ రాజరాజేశ్వర రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు సంగ స్వామి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్లాట్‌ను బేషరతుగా రిజిస్ట్రేషన్ చేయాలని, నాలా కన్వెర్షన్ ఉన్న ప్లాట్ వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని, సబ్ రిజిస్ట్రార్ సెలవులో ఉన్న రోజు వేరే వారికి చార్జ్ ఇవ్వాలని, 10 గంటల ప్లాట్‌ను నలుగురికి ఇవ్వాలని, రియాల్టర్‌లపై వేధింపులు మానుకోవాలనే సమస్యల పరిష్కారానికై మంగళవారం ఉదయం 10 గంటలకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.

## జిల్లా ఏఐసీసీ హ్యూమన్ రైట్స్ యూత్ ప్రెసిడెంట్‌గా గుగ్గిళ్ళ భరత్‌గౌడ్ నియామకం

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ(ఏఐసిసి హ్యూమన్ రైట్స్) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా సారంపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ భరత్ నియామకమయ్యారు. ఈ మేరకు హ్యూమన్ రైట్స్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షుడు వరెందర్ కుమార్ పాల్, రాష్ట్ర అధ్యక్షుడు ఎరుగు రాధాకృష్ణ సాయిలు భరత్‌కు అందజేశారు. కాంగ్రెస్ పార్టీలో కొన్ని సంవత్సరాలుగా క్రియాశీలక కార్యకర్తగా భరత్ పనిచేస్తున్నారు. తన నియామకానికి సహకరించిన హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు వరేందర్ కుమార్ పాల్, రాష్ట్ర యువత అధ్యక్షులు రాధాకృష్ణ సాయి, పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి, తంగళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు టోనీలకు భరత్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

**రుద్రంగి, ప్రభాతవార్త :**
రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఆ స్థాయిలో విద్యార్థులు విద్యలో రాణించాలని చందుర్తి ఎస్సీ సాంఘీక సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్రస్వామి అన్నారు. పదవ తరగతి పరీక్షల వంద రోజుల ప్రణాళికలో భాగంగా రుద్రంగి సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు సోమవారం రాత్రి బిస్కెట్లు, పండ్లు, చాయ్ అందజేశారు. వందరోజుల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు ప్రతిరోజు రాత్రి సమయంలో స్టడీ అవర్‌లో విద్యార్థులకు స్నాక్స్ అందజేయడం జరుగుతుంది. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నూతన వధూవరుల ఫోటో ఆర్ట్ పెయింటింగ్ బహుకరణ

### బహుకరించిన జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని శంకర్ నందన్ గార్డెన్స్‌లో సీనియర్ జర్నలిస్ట్ పబ్బు శ్రీనివాస్ - సులోచన దంపతులు ప్రథమ కుమార్తె వివాహం



జరగగా, వారి కూతరు యమున అల్లుడు క్రాంతి కుమార్ ఫోటోని ఆర్ట్ పెయింటింగ్ గీసి నూతన వధూవరులకు బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభు గీసిన ఆర్ట్ పెయింటింగ్ చూసి నూతన వధూవరులు, పబ్బు శ్రీనివాస్ సులోచన, బంధు మిత్రుల ఆనందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ధూమ్‌ధాం కళాకారులు కవి రచయిత రామంచ భరత్, శంబుక అవార్డు గ్రహీత, ఉస్మానియా ఉద్యమ నేత నలిగంటి శరత్ చమార్, కవి గాయకుడు గోల్కొండ బుచ్చన్న, గాయకులు ఆనంద్, రమాకాంత్, ప్రభుత్వ ఉపాధ్యాయులు రవి, కవ్వంపల్లి రమేష్, పబ్బు ప్రవీణ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు మధిర రవీందర్‌ను సన్మానించిన అంబాల ప్రభు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన మేదరి సంఘం ఎన్నికల్లో గెలుపొందిన జమ్మికుంటకు చెందిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మదిరే



రవీందర్, చింతల శ్రీనివాస్‌లను జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు) సోమవారం శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... నా ఆత్మీయ మిత్రుడు మదిర రవీందర్ మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు కావడం చాలా గర్వంగా ఉందన్నారు. ఇలాంటి మరెన్నో రాష్ట్ర జాతీయ స్థాయిలో గొప్ప పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంబుక అవార్డు గ్రహీత, ఉస్మానియా ఉద్యమ నేత నలిగంటి శరత్ చమార్, కవి గాయకుడు గోల్కొండ బుచ్చన్న, నేటిధాత్రి క్రైమ్ రిపోర్టర్ హన్మకొండ రమాకాంత్, బిఆర్ఎస్ యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గ నాయకుడు అంబాల రాజు, గంగారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సందిల్ల మైసమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, అనంతరం అంత్యక్రియల కోసం రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.



## శివాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని బొమ్మల గుడి శివాలయంలో



సోమవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావుతో పాటు స్థానిక కౌన్సిలర్ మద్ది లావణ్య సంపత్, కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, భోగం వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దాసరి ఆశీస్సులు తీసుకున్న సర్పంచ్ గుండేటి మధు యాదవ్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం హరిపురం గ్రామ సర్పంచ్ గుండేటి మధు యాదవ్ జన్మదినం సందర్భంగా హరిపురం గ్రామంలో మెడికవర్ హాస్పటల్



ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అలాగే మొక్కలు నాటి పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్, స్వీట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ గుండేటి మధు యాదవ్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుండేటి మధు యాదవ్ ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు మరింత సేవలు అందించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కర్ర మహేందర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కనికిరెడ్డి సతీష్, మ్యారవేయిన సాయిలు, తుమ్మల చంద్రయ్య, ముప్పు రాకేష్, ఈత లక్ష్మయ్య, కాసారపు మహేష్, బొమ్మ మహేష్, కంది మల్లేష్, బొంకూరి రాజు, గందం ప్రవీణ్, శంకర్, లక్ష్మయ్య, రాజయ్య, మహేష్, మహేందర్, పిట్టల అరుణ్, వీరయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరి అంధులకు చూపులు ప్రసాదించిన నేత్రదాత వీరవేణి రాయలింగం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామానికి చెందిన వీరవేని రాయలింగం మరణించగా సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారికి తెలుపగా వారి ఆధ్వర్యంలో వాసన్ ఐ బ్యాంక్ కిరణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంక్‌కు పంపారు. ఈ నేత్ర సేకరణ కార్యక్రమానికి సహకరించిన ఎంపిపి కునారపు రేణుకాదేవి, నాయకులు ఒజ్జ శ్రీనివాస్, డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొని నేత్రదాతకు జోహార్లు అర్పించి, కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి, కుమారులు రమేష్, సురేష్, భీష్మాచారి, కిరణ్, రేణుకాదేవి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లుకు సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అభినందనలు తెలిపారు.



## రాష్ట్ర ప్రభుత్వం హామీలను అమలు చేయాలి

### ప్రజా సమస్యలపై పోరాటం చేస్తాం

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకటరెడ్డి

కరీంనగర్,ప్రభాతవార్త:

దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం,వివిధ రాష్ట్రలపై కక్ష సాధింపు చర్యలను తక్షణమే విరమించుకోవాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లరెడ్డి భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,బిజెపి నాయకులు రాష్ట్రానికి ఏమి నిధులు తెచ్చారే సమాధానం చెప్పాలని అన్నారు.రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తెచ్చారా,సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా తీసుకువచ్చారా,ఏం



తెచ్చారో బిజెపి నాయకులు తెలపాలని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో మతం అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తూందని విమర్శించారు.మత పిచ్చి గాళ్లకు రాష్ట్రంలో స్థానం లేదని ప్రజలు,ప్రజా స్వామ్య వాదులు,మేధావులు మేల్కొంటున్నారని తెలిపారు.8 రాష్ట్రాల ప్రభుత్వాలను బిజెపి ప్రభుత్వం కూలగొట్టిందని ఆరోపించారు.బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడితే ఈడి,ఐటి దాడుల పేరీట భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు.బిజెపిలో ఉన్న ప్రజా ప్రతినిధులు వ్యాపారాలు చేయడం లేదా,వారికి సంస్థలు లేవా అని ద్వజమెత్తారు.బిజెపి పార్టీలో చేరితే దాడులు ఉండవా,ఇదేనా ప్రజాస్వామ్యం అంటే అని ప్రశ్నించారు.సీఎం రమేష్,సుజనా చౌదరి లాంటి వారినీ బిజెపిలో చేర్చుకున్న తర్వాత,వారిపై ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదో,బిజెపి నేతలు సమాధానం చెప్పాలని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోడి రాజ్యాంగాన్ని మార్చాడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.దేశంలో 2024లో అధికారంలోకి రావడానికి కుటిల ప్రయత్నాలు బిజెపి పార్టీ చేస్తూందన్నారు.2015లో నోట్ల రద్దు,2016లో జిఎస్టీ,రైతు వ్యతిరేక చట్టాలు,కార్మిక వ్యతిరేక చట్టలు తీసుకువచ్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.దేశంలోని ప్రభుత్వ రంగ ఆస్థులను,సంస్థలకు కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టలని మోడి చూస్తూన్నారని వెల్లడించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వలపై పోరాటం తప్పదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరికి దళిత బంధు,డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,పెన్షన్లు,రేషన్ కార్డులు వెంటనే ఇవ్వలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరికి అందించేలా చర్యలు తీసుకోవలని డిమాండ్ చేశారు.సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21న అన్ని జిల్లాల్లోని మండల తహసీల్దార్ కార్యాలయాల ముందు దర్నాలు నిర్వహిస్తామని స్పష్టంచేశారు.గవర్నర్ వ్యవస్థ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం కనుసన్నుల్లోనే నడుస్తూందని ఆరోపించారు.గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్‌తో దేశ వాప్తంగ అన్ని జిల్లాల్లోన్ని కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ దర్నాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి,కొయ్యడ సృజన్ కుమార్,సురేందర్ రెడ్డి,అశోక్,పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:

కావేరి సీడ్స్ ఎండీ గుండవరపు వనజ బాస్కర్ రావు 47వ వివాహ వార్సికోత్సవ సందర్భంగా,కరీంనగర్ హౌజింగ్ బోర్డ్‌లోని వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో,అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు సోమవారం ఒక ప్రకటనలో పామెర సుమాన్ రావు తెలిపారు.అన్నదానంతో పాటు వృద్ధులకు దుప్పట్లు,పండ్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్వాతి,అజయ్ కుమార్,ఉపేందర్ రావు,బిక్షపతి,శ్రావణ్, వెంకట్,తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె. వరుణ్‌రెడ్డి**

<u>ఉట్నూర్, ప్రభాతవార్త:</u>



ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ పీఓకు దరఖాస్తులను సమర్పించారు. కెరమెరి మండల కేస్లాగూడ గ్రామానికి చెందిన కుమ్ర పక్రు రైతుబంధు ఇప్పించాలని, గాదిగూడ మండల దాబా (కె) గ్రామానికి చెందిన మేస్త్రం మహదు గిరి వికాసం పథకంలో బోరు విద్యుత్ మోటార్ మంజూరు చేయాలని, జైనూర్ మండలం పవార్ గూడ గ్రామానికి చెందిన సీహెచ్ రాజేశ్వర్ తనకు ట్రైకార్ రుణం మంజూరు చేయాలని కోరారు. ఆయా ఆర్జీలను పరిశీలించిన పీఓ శాఖల వారీగా కేటాయించారు. సంబంధిత అధికారులు సమస్యలపై క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా శిక్షణ సహాయ కలెక్టర్ పి. శ్రీజ, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దిలీప్‌కుమార్, ఈఈ రాథోడ్ భీంరావు, అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్, ఓఎస్‌డీ కృష్ణయ్య పాల్గొన్నారు.

## యాదవ సంఘ భవనానికి భూమి పూజ

<u>ఉట్నూర్, ప్రభాతవార్త:</u>



ఉట్నూర్ మండల కేంద్రంలో యాదవ సంఘ భవనానికి ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యాం నాయక్ భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ముఖ్యంగా యాదవుకుల సోదరులకు గొర్రెల పంపిణీ చేసి వారి ఆర్థిక అభివృద్ధికి సహకారం అందించారని అన్నారు. అలాగే తన విధుల నుంచి 5లక్షల రూపాయలు భవన నిర్మాణానికి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పంద్రా జై వంతురావు, తదితర టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దంతనపల్లి చెరువు గూడ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే

<u>ఉట్నూర్, ప్రభాతవార్త:</u>



దంతనపెల్లి చెరువు గూడ గ్రామ పంచాయతీలలో ఎమ్మెల్యే రేఖా నాయక్ పర్యటించారు. ఆలయ నిర్మాణం కోసం తన సొంత నిధులు 1లక్ష రూపాయలు మంజూరు చేయడం జరిగింది. వీరి వెంట గ్రామ పటేల్‌తో కలిసి కొబ్బరికాయ కొట్టి పూజ చేశారు. వీరితో పాటు ఎంపీపీ పంద్రా జయవంతరావు, గ్రామ సర్పంచ్ కౌసల్యబాయి, వైస్ ఎంపీపీ బాలాజీ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు అజీముద్దీన్, ఉప సర్పంచ్ రాజేశ్వర్, జైనూరు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు సేద్మకి సీతారాం, మాజీ మండల అధ్యక్షుడు మునీర్, ఫ్యాక్స్ చైర్మన్ ప్రభాకర్‌రావు, ఎంపీటీసీ లచ్చు పటేల్, తదితరలు పాల్గొన్నారు.

## ఉట్నూర్ నూతన ఆర్డిఓ సురేష్‌కు సన్మానం

<u>ఉట్నూర్, ప్రభాతవార్త:</u>



ఉట్నూర్ రెవెన్యూ డివిజన్ అధికారిగా బాధ్యతలు స్వీక రించిన సురేష్ కదం ఆర్‌డీఓను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. ఈకార్య క్రమంలో ఉట్నూర్ ఎంపీపీ పంద్రం జైవంతురావు, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, వీరితో పాటు బీఆర్ఎస్ జిల్లా నాయకులు దాసండ్ల ప్రభాకర్, బీఆర్ఎస్వీ ఉట్నూర్ మండల అధ్యక్షుడు తన్నీరు సతీష్ఉన్నారు. అనంతరం ఉట్నూర్ మండలంలోని ఉన్న భూముల సమస్యలపై ఆర్డీఓతో చర్చించారు. ఈసందర్భంగా ఎంపీపీ, వైసీపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్డీఓ ధన్యవాదాలు తెలిపారు.

## లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

<u>ఆదిలాబాద్, ప్రభాతవార్త:</u>



ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నిరుపేదల నడ్డి విరుస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి భవిష్యత్తులో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే జోగురామన్న స్పష్టం చేశారు. ఉచితాలకు వ్యతిరేకమంటూ ప్రచారం చేసుకునే బీజేపీ నేతలు ప్రజా సంక్షేమానికి చేసింది శూన్యమని ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన పలువురు సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. జైనథ్, బేల, ఆదిలాబాద్ రూరల్, ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ముప్పై మంది లబ్దిదారులకు రూ.12లక్షల 90వేల500 రూపాయలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న మునేశ్వర్ ఏక్ నాథ్ అనే కార్యకర్త ఇటీవల ప్రమాదంలో మరణించగా, బాధి కుటుంబానికి రెండు లక్షల రూపాయల బీమా చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రౌత్ మనోహర్, ఎంపీపీ గంద్రత్ రమేశ్; బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, నాయకులు వెంకట్‌రెడ్డి, చంద్రయ్య, సతీష్‌పవార్, స్వరూప రాణి, బొడగం మమతలతో పాటు ఆయా మండలాలల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి చట్టాలు తెలవాలి

**- సీనియర్ సివిల్ జడ్జి క్షమాదేశ్ పాండే**

<u>ఆదిలాబాద్, ప్రభాతవార్త:</u>




విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని అన్యాయానికి గురవుతున్న సమాజంలోని విద్యార్థులకు 1098కి కాల్ చేసి వారికి న్యాయం జరిగేలా చూడాలని జిల్లా లీగల్ అథారిటీ, సీనియర్ సివిల్ జడ్జి క్షమాదేశ్ పాండే అన్నారు. సోమవారం తలమడుగు మండలంలోని ఖోడద్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14 సంవత్సరాలలలోపు పిల్లలంతా తప్పని సరిగా ఉచిత నిర్బంధ విద్యను అభ్యసించాలని, అలాగే 18 సంవత్సరాల లోపు బాలికలకు 21 సంవత్సరాల లోపు బాలురకు పెళ్లిళ్లు జరపడం చట్ట రీత్య నేరమని, అలా ఎవరైనా చేస్తే తోటి వారిని కాపాడే బాధ్యతలను విద్యార్థులు తీసుకోవాలని చెప్పారు. ఈకార్యక్మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి, ఉపాధ్యాయులు లక్ష్మి, వెంకన్న, సుకుమార్ పెట్టుకులే, వాసుదేవ్, మమత, సత్తెమ్మ, కిరణ్‌కుమార్, కోర్టు సిబ్బంది, సూపరింటెండెంట్ శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## బేకరీ ప్రారంభించిన ఎమ్మెల్యే అజ్మీర రేఖ నాయక్

<u>ఉట్నూర్, ప్రభాతవార్త:</u>



ఉట్నూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ బేకరినరి ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బేకరీ యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట ఉట్నూర్ మండల నాయకులు ఉన్నారు.

## పరామర్శించిన ఎమ్మెల్యే అజ్మీరా రేఖా నాయక్

<u>ఉట్నూర్, ప్రభాతవార్త:</u>



ఉట్నూర్ మండలంలోని హీరాపూర్, వడోని గ్రామాలకు ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ వెళ్లి పరామర్శించారు. హీరాపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ గణేష్ కూతురు ఉర్మిళ కొద్ది రోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అజ్మీరా రేఖా నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వడోని గ్రామానికి చెందిన పోలీసు కానిస్టేబుల్ పరుశురాం జగిత్యాల సీఎం సభ బందోబస్తులో పాల్గొన్న పరుశురాం గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి పరుశురాం లాంటి మంచి పోలీసు అధికారిని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఆయన మృతి పట్ల అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వపరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## గిరిజన పారిశ్రామిక శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మేళా

<u>ఉట్నూర్,ప్రభాతవార్త:</u>



గిరిజన పారిశ్రామిక శిక్షణ సంస్థ ఉట్నూర్‌లో ప్రిన్సిపాల్ కె. రమేశ్‌బాబు, ఆర్‌డీఎస్‌డీ కోఆర్డినేటర్ బిల్లా, శ్రీనివాస్‌రెడ్డి, ఏటీజే రామాంతాపూర్ అధ్యక్షతన ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహించారు. ఇందుకు గానూ వివిధ ప్రాంతాల నుంచి కంపెనీలు రావడం జరిగింది. కంపెనీ ఎంప్లాయిర్లు విద్యార్థిని, విద్యార్థులతో ఇంటర్వ్యూ చేసుకొని వారిని ఎంపిక చేయడం జరిగింది.

# వైభవంగా బంగల్‌పేట్ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ పున: ప్రతిష్టాపన



**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ పున: ప్రతిష్టాపన కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా నిర్మల్ పట్టణంలోని నగరేశ్వర వాడ శివాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడి నుంచి విగ్రహాన్ని భాజా భజంత్రీలతో, మహిళలు మంగళహారతులు, భక్తులు వేలాది సంఖ్యలో తరలివచ్చి పలు వీదులగుండా ఊరేగింపుగా బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయం వరకు చేరుకున్నారు. దారిపొడవునా భక్తులు పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు జడ్పి చైర్‌పర్సన్ కొరిపెల్లి విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయ కమిటి చైర్మెన్ కొడుకల గంగాధర్, వార్డు కౌన్సిలర్ బిట్లింగు నవీన్, డీఎస్పీ జీవన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



## శబరిమలకు వెళ్లే భక్తులకు ఆర్టీసీ 10 శాతం రాయితీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
ప్రతీ సంవత్సరం నిర్మల్ డిపో నుంచి శబరిమలై అయ్యప్పస్వామి దర్శనానికి, మకరజ్యోతి దర్శనానికి మండల పూజకు అయ్యప్ప స్వాములు బస్ బుక్ చేసుకుంటే పది శాతం రాయితీ కల్పిస్తున్నామని నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సారి కూడా అయ్యప్ప స్వాములు రెండు బస్‌లు బుక్ చేసుకున్నారని అన్నారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితం, సుఖవంతంగా ఉంటుందన్నారు. శబరిమలై వెళ్లడానికి భక్తులకు ప్రత్యేక బస్సులను కేటాయిస్తున్నామని అన్నారు. ఇందులో టీవీ, ఆడియో సౌకర్యం ఉంటుందని, యుద్ద ప్రాతిపదికన బస్సులు ఇవ్వబడుతాయని మొత్తం ధరలో పది శాతం రాయితీ కూడా ఇస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా బస్‌బుక్ చేసుకుంటే ఒక గురుస్వామి, ఇద్దరు కన్నె స్వాములు, ఇద్దరు వంట మనుషులు ఒక అటెండర్‌కు ఉచిత ప్రయాణం ఉంటుందని, ఈ సదావకాశాన్ని అయ్యప్ప భక్తులు, నాన్ స్వాములు కూడా వినియోగించుకోవాలని డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్ ఐ.రాజశేఖర్, గురుస్వామి మోహన్, నారాయణ స్వామి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### .. ప్రజావాణిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**
ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషిచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో ఆర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సిర్పూర్(టి) మండలం హీరాపూర్ గ్రామానికి చెందిన ఆత్రం లక్ష్మి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని కోరుతూ ఆర్జి సమర్పించారు. రెబ్బె మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన నంది బస్వయ్య పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేసి రైతుబంధు పథకం వర్తింప చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం జన్కాపూర్ గ్రామానికి చెందిన కామ్రె సుధాకర్ తనకు రద్దు చేయబడిన ఆసరా పింఛన్ పునరుద్ధరించి మంజూరు చేయాలని కోరుతూ ఆర్జి సమర్పించారు. ఆసిఫాబాదన మండలం దస్నాపూర్ గ్రామానికి చెందిన పొన్న పురుషోత్తం, మోతుగూడకు చెందిన ఉప్పరి తిరుపతి నిరుపేదలు అయిన తమకు ప్రభుత్వం అందిస్తున్న రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తు చేసుకున్నారు. ఆసిఫాబాద్ మండలం బజార్ వాడికి చెందిన సాహెరా బాను నిరుపేద నిరుపేద అయిన తనకు ఒంటరి మహిలా పించన్ అందించడంతో పాటు రెండు పడకల గదుల ఇండ్ల పథకంలో ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్ మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ ఖాదర్ ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్డి నిర్మించుకున్నానని సంబంధిత బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం టేకెన్ మోవాడ్ గ్రామస్థులు తమ గ్రామానికి ఒక కమిటి హాల్ మంజూరు చేయాలని కోరుతూ ఆర్జి సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రరమంలో అందిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## షీటీం సేవలపై అవగాహన

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**
కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం గ్రామంలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసిని సందర్శించి హతు, కళాజాత బృందం షీటీం సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కళాజాత బృందం, షీటీం సభ్యులు షీటీం పనితీరు. మహిళల అక్రమ రవాణా, మహిళల హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు,బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషన్ మీడియా వేధింపులు,లింగ సమానత్వం, తదితర వాటి గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు, మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం.9346987215 కాల్ చేయాలన్నారు. మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్‌లు రమా, సునిత, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త



## బోయవాడ అడెల్లిపోచమ్మను దర్శించుకున్న మంత్రి అల్లోల

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**
నిర్మల్ పట్టణంలోని స్థానిక బస్‌డిపో బోయవాడలో నూతనంగా



నిర్మించిన అడెల్లి పోచమ్మ అమ్మవారిని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, వారి అనుచరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెరాసా నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

**జన్నారం, ప్రభాతవార్త :**
జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న దుర్గామాత ఆలయ నిర్మాణానికి మురిమడుగు గ్రామానికి చెందిన



ఇంటెలిజెన్స్ విభాగంలో ఏఎస్ఐ గా పనిచేస్తున్న జాడి గంగన్న అయిదువేల పదహారు రూపాయల నగదును సోమవారం రోజున ఆలయ నిర్మాణానికి తనవంతుగా ఆలయ కమిటీ చైర్మన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అనంతరం ఆయన మాట్లాడుతూ... దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వాములై విరాళాలు అందజేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జాడి గంగాధర్, జాడి వెంకట్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వసుధ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాలు విస్తరించాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**
సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న వసుధ స్వచ్ఛంద సంస్థ సేవాగుణం మరువలేనిదని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఐపిఎస్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పి కార్యాలయంలో వసుధ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రాధాకృష్ణ, సెక్రెటరి సూర్య, కోఆర్డినేటర్ ఉమా, కిరణ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ స్వచ్ఛంద సేవ సంస్థ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు, ఎం.టి ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

### ... జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

సిర్పూర్ నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి రాబోయే ఎన్నికల్లో బీజేపి గెలుపునకు కృషిచేయాలని బీజేపి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం సిర్పూర్(టి)లో సభ అధ్యక్షుడు ఎల్ములె శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపి జిల్లా అధ్యక్షుడు ప్రతీ ఒక్కరు భారతీయ జనతాపార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతీ సమస్యపై పోరాటం చేసి ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా కృషిచేయాలని అన్నారు. అదే విధంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఎల్ములె శంకర్‌ని మండల అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. మండల అధ్యడిగా ఎన్నికైన ఎల్ములె శంకర్‌ను జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, బీజేపి నాయకులు శాలువాతో సన్మానించారు. మండల స్థాయి సమావేశానికి ముఖ్య అథితిగా హాజరైన బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులను సిర్పూర్(టి) మండల అధ్యక్షుడు, నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి టంకే ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, జిల్లా కార్యదర్శులు రాజేందర్‌గౌడ్, రాంటెంకి సురేష్, జిల్లా ఉపాధ్యాక్షులు చన్కపురి గణపతి, ముత్త అశోక్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేవూరి నర్సింహరెడ్డి,దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, కౌటాల మండల అధ్యక్షుడు వానుపేటేల్, పారిగాం ఉప సర్పంచ్ లావణ్య, నవేగాం ఉప సర్పంచ్ ముక్తేశ్వర్, మాజీ ఎంపిటిసి కాళిదాస్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

# విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే కామర్స్ టాలెంట్ పరీక్ష

### ... కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మినర్సింహం

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ (వాణిజ్య శాస్త్రం) విభాగం ఆధ్వర్యంలో ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు కామర్స్ సబ్జెక్టుకు సంబంధించి జిల్లా స్థాయి టాలెంట్ పరీక్షను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మినర్సింహం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి టాలెంటన పరీక్షల వలన విద్యార్థుల ప్రతిభకను వెలికి తీయవచ్చని తెలిపారు. కామర్స్ అధ్యాపకులు రాజు మాట్లాడుతూ ప్రస్తుతం కామర్స్ రంగంలో విరివిరిగా ఉపాధి అవకాశాలున్నందున విద్యార్థులు వాటిని ఉసయోగించుకోవాలని సూచించారు. ఈ పరీక్షకు జిల్లాలోని వివిధ ఇంటర్, డిగ్రీ కళాశాలల నుండి దాదాపు 100 మంది హాజరైనట్లు తెలిపారు. టాలెంట్ పరీక్ష ఫలితాలు మంగళవారం ఫలితాలు విజేతలకు బహుమతులు అందించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ రాజు, అధ్యాపకులు డి. జనార్ధన్,సుస్మీత, శ్రీనివాస్, కోటేష్, యాకూబ్ పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో మార్పుకు నాంది పలికింది బిజెపి

### ప్రజా సంగ్రామ యాత్రతో ప్రజలకు భరోసా

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్ రెడ్డి

*కరీంనగర్,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మార్పుకు నాంది పలికింది బిజెపి పార్టీ అని,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు.కరీంనగర్‌లో ఈ నెల 15న జరిగే ప్రజా సంగ్రామ యాత్ర బహిరంగ సభ స్థలాన్ని, సోమవారం ఆయన పరిశీలించారు.అనంతరం జిఎకె ఫంక్షన్ హాల్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ తలపెట్టిన ప్రజా సంగ్రమా యాత్రతో,రాష్ట్ర రాజకీయాల్లో మార్పు మొదలైందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో 5 విడతల్లో చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రకు, టిఆర్ఎస్ ప్రభుత్వం ఆటంకాలు సృష్టించినప్పటికి,ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.ముఖ్యమంత్రి కేసిఆర్ అవినీతి,నియంతృత్వ,నిర్లక్ష్య పరిపాలన తెలంగాణ సమాజానికి ప్రమాదకరంగా మారిందని తెలిపారు.ప్రజాస్వామ్య తెలంగాణ కోసం,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ప్రజా సంగ్రామ యాత్రను చేపట్టి,ప్రజల్లో భరోసా కల్పిస్తున్నారని తెలిపారు .తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కోసం బిజెపి,రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడు తుందన్నారు.5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ఈ నెల 15న కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించే బహిరంగా సభతో ముగుస్తుందని తెలిపారు.ఈ సభకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ముఖ్య అతిధిగా హాజరవుతారని వెల్లడించారు.ఈ సభకు ప్రజలు ,బిజెపి శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సభకు



అనుమతి ఇచ్చిన పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియ జేశారు.ప్రెస్‌మీట్‌లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి,బిజెపి నాయకులు వీరేందర్ గౌడ్,బాలకృష్ణ రెడ్డి,కుమ్మరి శంకర్,రాష్ట్ర అధికారి ప్రతినిధి రాణి రుద్రమ,మాజీ మేయర్ శంకర్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంగోపాల్ రెడ్డి,పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు,మీడియ కన్వీనర్ కటకం లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహనలో అంతర్ కళాశాలల క్రీడా పోటీలు

*కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*

శాతవాహన యూనివర్సిటీ పరిధిలో అంతర్ కళాశాలల (డిగ్రీ,పీజీ) క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు.సోమవారం కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ క్రీడా ప్రాంగణంలో,స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ నజీముద్దీన్ మునవర్ ఆధ్వర్యంలో నిర్వహించిన,క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ వరప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో విజయం సాధించిన, విద్యార్థులను అభినం దించారు.క్రీడా పోటీల్లో సెలక్ట్ అయిన క్రీడాకారులను,సౌత్ జోన్ టోర్నమె ంట్‌కు పంపి ంచడం జరుగుతుందని పేర్కొన్నారు.విద్యార్థులు చదువుతో పాటు,క్రీడాల్లో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పీడి విజయ్ కుమార్,వివిధ కళాశాలలో పిడిలు,పిఈటిలు,క్రీడాకారులు పాల్గొన్నారు.



# బండలింగాపూర్‌ను మండల కేంద్రంగా ప్రకటించడంపై హర్షం

### -గ్రామ కమిటి, కుల సంఘాల ఆధ్వర్యంలో కెసిఆర్, ఎమ్మెల్యేల చిత్రపటానికి పాలాభిషేకం

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*

బండలింగాపూర్ గ్రామంను మండల కేంద్రంగా ప్రకటిస్తున్నట్లు ఇటీవల జగిత్యాలలో జరిగిన బిఆర్ఎస్ (టిఆర్ఎస్) భారీ బహిరంగ సభలో సిఎం కెసిఆర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బండలింగాపూర్ గ్రామ కమాన్ వద్ద బండలింగాపూర్ గ్రామ కమిటి, మండల కే ంద్రంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లబండలింగాపూర్ మండల కేంద్ర సాధన కమిటి, అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే విద్యాసార్‌రావు, టిఆర్ఎస్ నాయకుడు కల్వకుంట్ల సంజయ్‌ల చిత్రపటాలతో కూడిన ప్లెక్సీకి సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ విడిసి, సాధన కమిటి నాయకులు మాట్లాడుతూ బండలింగాపూర్ గ్రామంను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత 115రోజులుగా గ్రామంలో వివిధ వినూత్నమైన రీతిలో నిరసనలు వ్యక్తం చేయడం జరిగిందని గతంలో కూడా ఎన్నో సార్లు ఎన్నో ప్రభుత్వాలకు వేడుకోవడం జరిగిందని తెలిపారు. మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకి, ప్రకటించిన సిఎం కెసిఆర్‌లకు గ్రామం తరుపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిటి అంజయ్య, వైస్ ఎంపిపి రాజేంధర్‌గౌడ్, ఎంపిటిసి అంకం స్వప్నశంకర్, గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు పిట్ట నాగార్జున గౌడ్, సాధన కమిటి అధ్యక్షులు కూకట్ల భూమయ్య, సింగిల్ విండో చైర్మెన్ శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జంగా గంగాస్వామి, కందరి ప్రతాప్, ఇత్తడి భూమరెడ్డి, ఆశోక్, గట్టయ్య, ప్రతాప్, ఆశోక్, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.



## చిగురుమామిడి మండల టీఆర్ఎస్ పార్టీ పదవులకు రాజీనామా ?

**పార్టీలో సముచిత స్థానం లేదంటూ నాయకుల ఆవేదన**

**ఇప్పటికే పార్టీలో వర్గపోరుతో ఇబ్బందులంటున్న వైనం**

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల టీఆర్ఎస్ పార్టీలో తమకు సముచిత స్థానం, గౌరవం దక్కడం లేదంటూ పలువురు నాయకులు తమ పదవులకు రాజీనామ చేయబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే వర్గాల పోరుతో ఇబ్బందులు పడుతున్న తమకు పార్టీలో సరైన గుర్తింపు కూడా ఇవ్వడం లేదని, త్వరలో తమ పదవులకు రాజీనామా చేయడం తథ్యం అని అంటున్నారు. బుధవారం రోజున పార్టీలో చోటు చేసుకున్న పలు పరిణామాల దృష్ట్యా ఈ రాజీనామాల పర్వం కొనసాగబోతున్నట్లు తెలుస్తుంది. పార్టీలో కొంత మందికి మాత్రమే అందలాలు లభిస్తున్నాయని, కింది స్థాయి నాయకులకు, కార్యకర్తలకు ఎప్పుడు గౌరవం లభిస్తుందని, పదవులు ఉన్నవారికే తిరిగి పదవులు కట్టబెడుతున్నారని ప్రశ్నిస్తున్నారు. పార్టీ మండల పదవులకు మాత్రమే రాజీనామానా ? లేక పార్టీకి కూడా రాజీనామాలు చేస్తారా ? అని పార్టీలోని ఇతర కార్యకర్తలు అయోమయంలో పడుతున్నారు. పార్టీలో వర్గాలు, పదవుల రాజీనామాల పర్వం ఇలానే కొనసాగితే పార్టీ మనుగడకు కష్టకాలం దాపురించనుందా అని పార్టీ అభిమానులు, శ్రేణులు, విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే పార్టీలో రాజీనామాలు, సస్పెండ్‌లు కొనసాగుతున్న విషయం తెలిసిందే.

## పిహెచ్‌సి డా.నరేంధర్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారి నరేంధర్‌ను సోమవారం సర్పంచ్ బద్దం సుగుణ-రాజేష్‌లతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. డా.నరే ంధర్‌కు వైద్య విద్యలో అనస్తీషియా కోర్సులో సీటు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుడు కనిపించకపోయినా నమ్మకంతో కాపాడుతుంటే మీరు మాకు దగ్గర ఉండి కరోనా విపత్కర సమయంలో ప్రాణాలను పనంగా పెట్టి అందించిన సేవలు అభినందనీయమని తెలిపారు. గ్రామంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు చేసిన సేవలకు ఋణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోగవందన-గంగాధర్, వార్డు సభ్యులు పిడుగు ముత్తమ్మ-తమ్మయ్య, ఏనుగు నర్సయ్య, నాయకులు పుల్ల జగన్‌గౌడ్, మల్లయ్య, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షునిగా మహమ్మద్ అఫ్సర్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కాంగ్రెస్ కమాన్‌పూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షునిగా మహమ్మద్ అఫ్సర్ నియమితులయ్యారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అక్బర్ అలీ కాంగ్రెస్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షునిగా మహమ్మద్ అఫ్సర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చేతుల మీదుగా మహమ్మద్ అఫ్సర్‌కు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. తన నియామకానికి సహకరించిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు, నియమించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అక్బర్ అలీకి మహమ్మద్ అఫ్సర్ కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నస్పూర్, ప్రభాతవార్త



కారు నిర్లక్ష్యంగా నడిపి బైక్‌ను ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలోని అరుణక్క నగర్‌లో చోటు చేసుకుంది. స్థానికులు శ్రీరాంపూర్ ఎస్సై మానస తెలిపిన వివరాల ప్రకారం గోదావరిఖని నుండి మంచిర్యాల వైపు వెళ్తున్న కారు ముందుగా వెళ్తున్న బైక్‌ను డీకోట్టడతో రావికంటి శ్రీనివాస్ (48) తలకు తీవ్ర గాయాలయాయి. విషనయం తెలుసుకున్న వెంటనే స్థలానికి పోలిసులు చేరుకోని గామపడిని వ్యక్తిని మంచిర్యాల ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. నిర్లక్ష్యంతో కారు నడపడంతో ప్రమాదం చోటు చేసుకుందని ఎస్ఐ పేర్కొన్నారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతుని అల్లుడు కొల్లేటి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

**-ఎం.సి.పి.ఐ.యు జిల్లా సబ్బని కృష్ణ**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



ఎం.సి.పి.ఐ.యు రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, యువకులు, మహిళలు, రైతులు కార్మికుల్గు అన్నివర్గాల ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రంలోని అన్ని తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించి వినతిప్రతాలు ఇవ్వడంలో భాగంగా సోమవారం ఎం.సి.పి.ఐ.యు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ ఆధ్వర్యంలో బెల్లంపల్లి తాసీల్దార్ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సమస్యలు కోకొల్లలు గావున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగులో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతీ యువతకు ఇటువంటి జామీను లేకుండా పది లక్షల రుణ సౌకర్యం కల్పించాలని, నిరుద్యోగ భృతిని అందజేయాలని, అర్హులైన పేదలందరికి పెన్షన్లు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, రైతు సమస్య పరిష్కరించి లక్ష రూపాయల రుణమాఫిని పూర్తిగా చేసి మళ్ళీ కొత్త పంట రుణాలు అందించాలని, ధరణి వెబ్‌సైట్‌లో నెలకొన్న సమస్యలను సరిచేసి రైతులందరికి భూములను రెవెన్యూ రికార్డులలో నమోదు చేయాలని, దళితులందరికి దళిత బంధు ఇవ్వాలని ,శాస్త్రీయ విద్యా విధానంతో కేజి టు పీజి ఉచిత నిర్భంధ విద్యను అమలు చేయాలని ,ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటేనె భర్తి చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనాలు నిర్మించాలనికోల్‌బెల్ట్ ప్రాంతాలలో బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, బెల్లంపల్లి పట్టణంలోని ఇండ్లకు ఎటువంటి షరతు లేకుండా పట్టాలు అందజేయాలని, బెల్లంపల్లి కాలేజీని అప్‌డేట్ చేసి ఇంజనీరింగ్ కాలేజీగా మార్చాలని, బస్ డిపో ఏర్పాటు చేయాలని, ఐటిఐ, బిఈడి, పిజి, వృత్తి విద్యాకోర్సులకు సంబంధించిన కళాశాలలు, మహిళ పోలీస్ స్టేషన్, సబ్ జైల్ నిర్మించాలని, బెల్లంపల్లి నియోజకవర్గంలో మామిడి యార్డ్, జిన్నింగ్ మిల్, జూనియర్ కళాశాలలను ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని, అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టం అందించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవకతవకలు సరిచేసి సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి వెంటనె రైతులకు డబ్బులు అందించే విధంగా చూడాలని, వివిధ రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బని రాజేంద్రప్రసాద్, కొండ శ్రీనివాస్ బర్ల స్రవంతి, ఆకాష్, లక్ష్మణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లి, ప్రభాతవార్త



నియోజకవర్గ పరిధిలో 31 మంది లబ్ధిదారులకు పన్నెండు లక్షల అరవై ఎనిమిది వేల రూపాయల సిఎం సహాయ నిధి చెక్కులను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి శాసన సభునయలు దుర్గం చిన్నయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎంపీపీ గోమాస శ్రీనివాస్, కన్నెపల్లి జడ్పీటిసి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్, ఎంపీటీసీ శ్రీదేవి, కౌన్సిలర్లు షేక్ అఫ్సర్, కృష్ణ, చంద్రశేఖర్, నెన్నెల మండల కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, ఇతర ప్రజా ప్రతినిధులు, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'సెస్' అభ్యర్థుల ఊగిసలాట..!

**-ఎన్నికల్లో పోటి చేద్దామా.. వద్దా.. -పోటీ చేస్తే ఖర్చులు భరించగలమా**

**-ప్రచారానికి సమయం సరిపోతుందా**

**-17 వరకు ఓటర్ల జాబితా ఇవ్వమంటున్న సెస్ అధికారులు**

**-అయోమయంలో పోటీదారులు**

కోనరావుపేట,ప్రభాతవార్త

సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఊగిసలాడుతున్నారు. మంగళవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం నేపథ్యంలో పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచారంలో జోరు పెంచడమా, వెనక్కి తగ్గడమా అనే సందిగ్ధంలో ఉన్నారు. ఇప్పటికే పలుమార్లు సెస్ ఎన్నికల పై కోర్టులను అశ్రయించగా, పలు అనుమానాలకు తావిస్తుంది. దీంతో పోటీ చేసే అభ్యర్థులు గందరగోళం నెలకొనడంతో కోనరావుపేట మండలంలో ఎన్నికల వేడి కనిపించడం లేదు.ఇప్పటికే సెస్ ఎన్నికల్లో పోటీ చేసి, తమ అభ్యర్థిని గెలిపించుకోవాలనీ ప్రధాన పార్టీలు సిద్ధంగా ఉన్నాయి. కానీ అభ్యర్థులు మాత్రం ఓటర్ల వద్దకు ఎలా వెళ్లాలనే తర్జభర్జన పడుతున్నారు.కోనరావుపేట మండలం జనరల్ కెటగిరికి రావడంతో పలు అభ్యర్థులు పోటీ చేసేందుకు సన్నద్ధం అవుతుండగా, ఓటర్లు జాబితలో తప్పులు ఉన్నాయని,రిజర్వేషన్‌ల పై ఒకరు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో సెస్ అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు సజావుగా సాగుతాయా లేవా అనే అనుమానాలు అభ్యర్థులకు నెలకొంటున్నాయి. అదేవిధంగా 13 నుంచి 15 వరకు నామినేషన్లు స్వీకరించే ప్రక్రియ ప్రారంభం అవుతుండగా, 17న స్క్రూటిన్ ఉండగా, 24న పోలింగ్ నిర్వహించనున్నారు. కాగా పోటీ చేసే అభ్యర్థులకు కేవలం 6 రోజులు మాత్రమే ప్రచారానికి మిగిలి ఉన్నాయి. మండలంలో సెస్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించే ఓటర్లు 6890 మంది ఉన్నారు. కాగా సెస్ ఎన్నికల అధికారులు మాత్రం పోటీలో ఉండే అభ్యర్థులు ముందుగా దరఖాస్తు చేసుకోవడంతో పాటు తగిన ఫీజు చెల్లిస్తేనే సెస్ అధికారులు 17న ఓటర్ల జాబితా ఇస్తామనడంతో అభ్యర్థులు అయోమయంలో పడుతున్నారు. కొద్ది రోజుల్లోనే ప్రతి ఓటరు వద్దకు పోటీ చేసే అభ్యర్థి ఎలా ప్రచారం చేయాలనే ఆలోచనలో అభ్యర్థులు ఉన్నారు. అభ్యర్థులకు మిగిలిన ఉన్న రోజుల్లో ప్రచారం చేయలేమనే ఆందోళన నెలకొంది. ఇప్పటికే కొంత మంది అభ్యర్థులు ప్రచారానికి సిద్ధమై, గ్రామాల్లో ఉన్న కుల సంఘాల మద్ధతు కూడగట్టే ప్రయత్నంలో ఉన్నారు. ఏది ఏమైనా పోటీ చేసే అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో లక్షల్లో ఖర్చు అవుతుందని, అన్ని పైసలు పెట్టి గెలువకపోతే ఎలా అనే అనుమానాలతో పాటు కోర్టులో కేసులు వేయడం లాంటి ఘటనలతో సెస్ ఎన్నికల పోటీలో ఉందామా, వద్దా అనే ఊగిసలాటలో అభ్యర్థులు ఉన్నారు. ఏది ఏమైనా సెస్ ఎన్నికలను మాత్రం అన్ని ప్రధాన పార్టీలు ఛాలెంజ్‌గా తీసుకున్నాయి.

## రాజన్న క్షేత్రం, భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త :

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రం సోమవారం స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులతో భక్తజనసంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వేకువ జామునే భక్తులు స్వామివారికి తలనీలాలను సమర్పించి, పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాల్లో సందడి నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

# ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితుల కోసం మరో ఉద్యమం

- ఇద్దరు బ్రోకర్లు, 78 మంది దళారులు
- 270 మంది బాధితులు, 20 కోట్ల రూపాయల లెక్క తేలుస్తాం...
- అన్ని రాజకీయ, యువజన పార్టీలు, కార్మిక సంఘాలతో అఖిల పక్షం వేదిక ఏర్పాటుకు సన్నాహాలు
- గోదావరిఖనిలో బాధితులకు పెరుగుతున్న సానుభూతి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సిఎల్) ఉద్యోగాల కోసం కోట్ల రూపాయలు చెల్లించి మోసపోయిన బాధిత కార్మికులకు న్యాయం చేయడానికి మరో ఉద్యమం మొదలు కానుంది. ఇంత కాలంగా నీరు గారిన ఉద్యమం ఒక్కసారిగా ఆకాశానికి ఎగసి పడే విధంగా యువ శక్తి ముందుకు వస్తుంది. ఆర్‌ఎఫ్‌సిఎల్ పునఃప్రారంభం సమయంలో కొంత మంది దళారులు అమాయక యువకులను




నమ్మించి మోసం చేసిన ఉధంతం ఇక్కడ దాదాపు వందలాది మంది యువకులు మోసపోయారు. దాదాపు ఈ వ్యవహారం నడిపించిన వారందరూ అధికార టిఆర్ఎస్ (ప్రస్తుత బిఆర్ఎస్) పార్టీ నాయకులు కావడం గమనార్హం. అందులో రామగుండం నగర పాలక సంస్థకు చెందిన మున్సిపల్ కార్పొరేటర్లు కావడం.. వీరందరూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సన్నిహిత బంధువుల, స్నేహితులు కావడం మరో కొస మెరుపుగా ఉంది.



ఈ ప్రాంతంలో వందలాది మంది దళారులు చేసిన ఈ మోసానికి ఎమ్మెలే య కూడా వీరి మాటలకు మోసపోయారా తెలియడం లేదు. అధికార పార్టీకి చెందిన ఇద్దరు సబ్ కాంట్రాక్టర్లు గోపగాని మోహన్ గౌడ్, గుండు రాజు వీరిద్దరూ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా, కార్పొరేటర్లుగా పోటీ చేసి మోహన్ గౌడ్ కేవలం ఒకే ఒక్క ఓటు తేడాతో ఓడిపోయారు. ఇక మరో వ్యక్తి గుండు రాజుకు పార్టీ 36వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొంతల రాజేష్‌పై 150 ఓట్ల పైగా తక్కువ ఓట్లు తేడాతో ఓడిపోయారు. కాగా మరో కార్పొరేటర్ టిఆర్ఎస్ పార్టీ టికెట్ లభించకపోయిన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. కొంత కాలం తరువాత అతను కూడా టిఆర్ఎస్ పార్టీలో కలిసి ప్రస్తుతం జిల్లా స్థాయి ముఖ్యమైన బాధ్యతలు నిర్వహి స్తున్నారు. వీరందరూ ఎమ్మెల్యేకు దగ్గరగా ఉండటం వలన ఎమ్మెల్యే కొన్ని నిర్ణయాలు తీసుకునేందుకు ఆలోచిస్తున్నట్లు కొందరు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎమ్మెల్యే ఏదో ఒక నిర్ణయం తీసుకొని బాధితుల




సమస్య పరిష్కారానికి నడుం కట్టాలని పలువురు పార్టీ శ్రేణులు కోరుతున్నారు. యువజన, కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళలను ఆహ్వానించి (టిఆర్ఎస్ పార్టీ వారిని మినహాయించి) అందరితో కలిసి ఒక అఖిల పక్షం వేదిక ప్రకటించాలని అందుకోసం మంగళవారం గోదావరిఖని పట్టణంలో ఒక మౌన ప్రదర్శన నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది.

## ఆగని మానేరు అక్రమ ఇసుక తరలింపు

### - తమను ఎవరూ పట్టుకోరనే ధీమా

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మంథని మండలంలోని గోపాల్ పూర్, చిన్నఓదాలతో పాటు ముత్తారం మండలం ఖమ్మం పల్లి మానేరు నది నుండి అక్రమంగా ఇసుకను అక్రమార్కులు యధేచ్చగా తరలిస్తు పైగా తమను ఏఅధికారి పట్టుకోదని బహిరంగా అక్రమార్కులు చెప్పుతుండటంతో అక్రమార్కులు ధైర్యంగా ఇసుక రవాణా చేస్తున్నారో తెలుస్తుంది. ప్రతిరోజు ఇస్టారీతిలో మానేరు నుండి ఇసుకను తరలిస్తున్నారు. అదేవిదంగా ఆదివారం వచ్చిందంటే చాలు ట్రాక్టర్ యజమానులు పగలు, రాత్రి తేడా లేకుండా యదేచ్చగా మానేరు నుండి ఇసుకను తరలిసు_న్నారు. ఇసుక తరలింపు విషయం తెలిసినను అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా అక్రమార్కులు ఇసుకలను అడ్డగోలుగా రవాణా చేస్తూ సోమ్ముచేసుకుంటున్నారు. గోపాల్‌పూర్ రోడ్డుపైన నడిచివెళ్లే పాదాచారులతో పాటు ద్విచక్రవాహన దారులు వేగంగా వచ్చే ఇసుక ట్రాక్టర్లతో ఎప్పుడేం ప్రమాదాలు జరుగుతాయోనని భయపడిపోతూన్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి అక్రమార్కులపైన తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వర పరిష్కరం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను అదేశాంచారు. సోమవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమ్యానాయక్ 25 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడలన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అన్నింటిని పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ, భూసమస్యలను క్షేత్ర స్థాయి పరిశీలించి పరిష్కరం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రెవెన్యూ అధికారి శ్రీనివాస్ రావు, వేములవాడ అర్‌డివో పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కుల సంఘాల సంక్షేమానికి సర్కారు పెద్దపీట

### - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

*చొప్పదండి ప్రబాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం కుల సంఘాల సంక్షేమానికి పెద్దపీట వేసిందని అభివృద్దే ద్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని మల్లన్నపల్లిలో మహిళా సంఘం భవన నిర్మాణమునకు భూమి పూజ, కాట్నపల్లి గ్రామములో అంబేద్కర్ సంఘ భవనంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేందుకు తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఎందరో నిరుపేదలకు ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. అనంతరం చొప్పదండి పట్టణంలో ఆర్ఎంపి వైద్యులు డా. గోపాల్ అనారోగ్యంతో బాదపడుతుండడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, సర్పంచ్ లింగంపల్లి లావణ్య, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, కొండగట్టు డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్‌పార్టీ మండల శాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఒ స్వరూప, పలువురు సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :*



ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలు, ధరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జి.రవి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు మంద మకరంద్, బిఎస్ లతలతో కలిసి హాజరై ప్రజల నుంచి ఆర్జీలు, ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు ధరఖాస్తులను పరిశీలించి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆర్జీలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ, భూ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారం చూపాలని ఆదేశించారు. కాగా సోమవారం ప్రజావాణికి మొత్తం 16 పిర్యాధులు వినతులు వచ్చాయి.

## తెలంగాణజాగృతి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి వెళ్ళిన జాగృతి యువజన నాయకులు

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి తెలంగాణ జాగృతి యూత్ జిల్లా అధ్యక్షుడు గణవేని మల్లేస్‌యాదవ్ ఆధ్వర్యంలో తుమ్మ గంగాధర్, పోతారపు రమేష్, బుట్టు రంజిత్, గంగుల శ్రీనివాస్, మీసా వేణుగోపాల్, జుర్రు శ్రీనివాస్, రేగుంట రంజిత్, పొట్టుపల్లి చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌పై టిఆర్ఎస్ నాయకుల వాఖ్యలు అనుచితం

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై టిఆర్ఎస్ నాయకులు అనుచిత వాఖ్యలను బిజెపి సోషల్ మీడియా జగిత్యాల జిల్లా కమిటి మెంబర్ గొల్కొండ ప్రవీణ్ ఖండించారు. సోమవారం మండలంలోని మొగిలిపేట గ్రామంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మొగిలిపేట గ్రామంలో 30డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించామని దొంగ మాటలు మాట్లాడుతున్నారాని 30కాదు కదా ఒక్కటి చూపించిన బిజెపి పార్టీకి, పార్టీ



బాధ్యతలకు రాజీనామా చేసి టిఆర్ఎస్ ఎమ్మెల్యేకు పాలాభిషేకం చేస్తానని నిరూపించకపోతే టిఆర్ఎస్ నాయకులు పార్టీకి, మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వస్తే చూపిస్తా అన్న టిఆర్ఎస్ మండలాధ్యక్షుడి మాటలకు కట్టుబడి ఉన్నామని వెంటనే వచ్చి కట్టించిన ఇళ్ళు చూపించాలని లేదంటే ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుని బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మొగిలిపేట బండిరేవు గంగాపేరు చెప్పుకుని రెండు సార్లు గెలిచిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు గోదావరి ఉధృత వలన పంట భూములు కొల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించకపోగా కనీసం పరామర్శించడానికి కూడా రాలేదని విమర్శించారు. నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని లేని యెడల పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల ఉపాధ్యక్షుడు మోకు రాజేందర్, నాయకులు బంటు మారుతి, మోకు సంజీవ్, అంకతి భీమన్న, రమేష్, అన్నారపు పోషయ్య, లింబాద్రిలు పాల్గొన్నారు.